## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం




16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 20, జనవరి 2024 16 పేజీలు



## ప్రభుత్వ విద్యాసంస్థలో

# అమ్మాయిల ట్రాప్?



హుజుర్‌నగర్ జనవరి 10 ప్రభాతవార్త : విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఆ..మాస్టారు తన బాధ్యతలను మరిచాడు. అభంశుభం తెలియని ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు గౌరవ ఉపాధ్యాయ వృత్తికే మాయని మచ్చను తీసుకొస్తున్నాడు.ఆ..మస్టారు అసభ్య ప్రవర్తన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని ఒక ప్రభుత్వ విద్యాసంస్థలో ఈరకమైన వికృత చేష్టల పట్ల స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.



అమ్మాయిలపై అధ్యాపకుల అసభ్యకరమైన ప్రవర్తనలు

సహకరిస్తున్న సహచరులు...మతలబేంటి...?

చదువుతున్న అమ్మాయిలతో ఎఫైర్లు

గుట్టు బయటకు రాకుండ ఫెయిల్ చేస్తామని విద్యార్థులకు బెదిరింపులు

టైంకు రారు....పాఠాలు చెప్పరు

అసలు పాఠాలు వదిలి ప్రేమపాఠాలు వల్లిస్తున్న వైనం

ఉన్నతాధికారులతో దోస్తు....విద్యాసంస్థలో ఆ..మాస్టారుదే..జబర్దస్తు

2 లో..

## పాఠశాల నిర్వహణ కమిటీ

# ఎన్నికల హడావిడి



2 లో

నేడు నోటిఫికేషన్ జారీ

ఈ నెల 29న ఎన్నికలు

నడిగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడంతో విద్యాశాఖ అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ నెల 29న ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు స్థానిక సంస్థలు, ప్రభుత్వ, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు.



16వ పేజీలో...

## పెద్ద గుట్టపై బ్లాస్టింగ్ క్రషర్ నిర్వహణపై అధికారుల విచారణ

ఆత్మకూర్,ప్రభాతవార్త: మండలంలో నిర్వహిస్తున్న కెఎస్ఎన్ఎల్ పెద్ద గుట్ట బ్లాస్టింగ్‌పై గ్రామస్తులు , రైతులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు పలు శాఖల అధికారలు శుక్రవారం విచారణ చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రెషర్ నిర్వహణ చేపడుతున్నారని , పెద్ద పెద్ద బ్లాస్టింగులు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, బోర్లు పూడిపోతున్నాయంటూ ఇప్పటికే పలుమార్లు రైతులు, గ్రామస్తులు వివిధ శాఖల అధికారులతో పాటు నాయకులకు



16వ పేజీలో...

## సభ్యుల గైర్హాజర్‌తో వీగిన అవిశ్వాసం..

### పాతపాలకమండలి యదాతథంగా కొనసాగింపు పటిష్టమైన భద్రత మధ్య పాక్స్ ప్రత్యేక సమావేశం

తడకమళ్ల(మిర్యాలగూడరూరల్) జనవరి 19 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పాక్స్) పాలక మండలిపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభ్యులెవరూ హాజరుకాకపోవడంతో వీగిపోయింది. శుక్రవారం స్థానిక పాక్స్ కార్యాలయంలో జిల్లా సహకార అధికారి అర్.కిరణ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశంలో నిర్ణీత సమయం ఉదయం 10:గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు సభ్యులు ఎవరు సమావేశానికి హాజరుకాకపోవడంతో సమావేశం వీగిపోయినట్లు అయన ప్రకటించారు.



16వ పేజీలో...

## మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట సైబర్ క్రైమ్ డీఎస్‌పి శ్రీనివాస్, కోదాడ డీఎస్‌పి ప్రకాశ్ యాదవ్‌లు అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శినీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన కొంతకాలంనుంచి సైబర్ నేరాలు పెరిగిపోయాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు...

# ప్రభుత్వ విద్యాసంస్థలో అమ్మాయిల ట్రాప్?

(మొదటి పేజీ తరువాయి..)

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఈ.. మాస్టారు... లైఫ్ స్టైల్ పూర్తి డిఫరెంట్.. ప్రభుత్వ విద్యాసంస్థలో బాధ్యతగల పోస్టులో ఉండి.... ఈయనగారు వెలగబెడుతున్న నిర్వాకం వినటానికే ఇబ్బందిగా ఉంది...ఇది ఇలా ఉండగా సద రువిద్యాసంస్థలోని మరో ఇద్దరు సహచరులు ఈయనకు తోడుగా నిలుస్తు వీరు కూడా ఆయననే అనుసరిస్తు అమ్మాయిలను వేదిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం..వీరు చేస్తున్న చేష్టలతో ఆ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు విషయాన్ని బయటకు చెప్పలేక మానసిక వేదనకు గురవుతున్నట్లు పేరు చెప్పటానికి ఇష్టపడని కొంతమంది విద్యార్థులు విలేకరులకు ఉప్పందించారు......

**ప్రశ్నించిన వారిపై బెదిరింపులు...**

గత కొంతకాలంగా వీరు కళాశాలలోని పలువురు అమ్మాయిలకు మాయమాటలు చెప్పి ట్రాప్‌లోకి దించి జల్సాలు చేస్తున్నారంటే ఎవరైనా నమ్ముతారా...?వీరి చేష్టలు ఇటీవల శృతిమించి క్లాస్‌రూం వరకు రావడంతో తోటి విద్యా ర్థులు మదనపడుతున్నారు... ఇదేమిటని ఒకరిద్దరు ధైర్యం చేసి ప్రశ్నిస్తే మహిళా టీచర్‌తో వీర బాదుడు బాదించినట్లు సమాచారం... జరుగుతున్న ఈ కీచకపర్వం బయటకు పొక్కకుండా విద్యార్థులను బెదిరించడం...ఇదే విద్యాసంస్థలో ప్రాక్టికల్స్ జరుగుతాయని ఎదురుతిరిగినా.. ఎవరికైనా జరుగుతున్న విషయాలను బయటకు చెప్పినా మార్కులు కట్ చేస్తామని, ఫెయిల్ చేస్తామని బెదిరిస్తున్నారంటే ఎలాంటి పరిస్థితి నెలకొందో ఇట్టే తెలుస్తుంది. గతంలో కూడా బాధ్యతగల ఈ మాస్టారు అమ్మాయిల విషయంలో వివాదాలు తలెత్తటంతో ఉన్నతాధికారులతో రాజీపడి సస్పెండ్ కాకుండ తప్పించుకున్నట్లు సమాచారం..అయితే ఉన్నతాధికారులు సదరు విద్యాసంస్థలో ప్రధాన బాధ్యతల నుంచి తప్పించిన సంఘటనలు కూడా ఉన్నాయని సమాచారం. వీరు చేస్తున్న తతంగం అంతా కొంతమంది విద్యార్థులు వీడియోలో కూడ బంధించినట్లు కూడా సమాచారం. ఇటీవల ఒక అమ్మాయి ట్రాప్‌లో పడ్డ విషయం తల్లిదండ్రులకు తెలిసి సదరు మాస్టారుతో గొడవ పడి హాస్టల్‌లో ఉన్న ఆ అమ్మాయిని ఇంటికి తీసుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది.ఆడపిల్ల కావటంతో విషయం బయటకు పొక్కితే తమ కుటుంబం పరువుపోతుందని మౌనంగా ఉన్నట్లు సమాచారం. ఇక్కడ ట్విస్టు ఏమిటంటే ఆ.. విద్యాసంస్థలో పనిచేస్తున్న పెద్ద సారు చేస్తున్న తీరును అలుసుగా తీసుకున్న మరో ఇద్దరు ఇదే అదునుగా అమ్మాయిలను ట్రాప్ చేసేందుకు ప్రయత్నించగా ఆ విద్యార్థులు ఎవరికి చెప్పాలో తెలియక మానసిక క్షోభ పడినట్లు తెలిసింది.వీరిలో ఒక అమ్మాయి ధైర్యం చేసి తన తండ్రితో చెప్పటంతో ఆయన సదరు విద్యాసంస్థకు వచ్చి సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది.ఈ విద్యాసంస్థలో వీరు తప్ప మిగిలిన వారు తమ పని తాము చేసుకుని వెళ్తున్నారే తప్ప ఇదేమి పట్టించుకోకుండ ఉండటం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. జరుగుతున్న ఈ వ్యవహారం అంతా విద్యార్థులందరికి, పనిచేస్తున్న సిబ్బందికి తెలిసినప్పటికి గుట్టును బయటకు చెప్పటానికి భయపడుతున్నా రంటే ఆ...మాస్టార్లు ఎంతలా భయపెడుతున్నారో అర్థమవుతుంది.ఇక ట్రాప్‌లో పడిన అమ్మాయిల తల్లిదండ్రులు మా కుటుంబ పరువు పోతుందని ఎవరికి వారు జరిగిన విషయాలను బయటకు చెప్పేందుకు నిరాకరిస్తుండటం గమనార్హం.వీరంతా ఒక పథకం ప్రకారం ట్రాప్ చేస్తున్నారని, అమ్మాయిలను ట్రాప్ చేసే విషయంలో వీరంతా చాకచక్యంగా చాలా తెలివిగా ఈ కీచకపర్వాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. విద్యాసంస్థలో చదువుతున్న అమ్మాయిల కుటుంబ నేపథ్యం తెలుసుకుని ప్రధానంగా పేద కుటుంబాలను,ఎవరి అండలేని కుటుంబాలకు చెందిన అమ్మాయిలను వీరు టార్గెట్ చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈకీచక అధ్యాపకుల వ్యవహారం బయటకు పొక్కితే సాక్ష్యం కూడ చెప్పకుండ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విద్యాసంస్థలోని కిందిస్థాయి సిబ్బంది ఇద్దరు ధైర్యం చేసి ఇదంతా ఏంది సారు..ఇదేదో మాకు కూడ చుట్టుకొస్తుంది చదువుకోనం వచ్చిన అమ్మాయిలతో ఇదేంటని నిలదీయటంతో కీచక మాస్టారు ఉన్నతాధికారులతో తన పరపతిని ఉపయోగించి సదరు సిబ్బందికి వచ్చే అలవెన్సులు రాకుండ చేయటం, సమయానికి రావటం లేదని పిర్యాదులు చేసి ఇబ్బందులకు గురి చేయటంతో తమకెందుకులే అనుకునే విధంగా నోరు మూయించిన ఘనులని తెలిసింది. ఇంత జరుగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయింది.. ఎందుకంటే ప్రభుత్వ విద్యాసంస్థలను ఉన్నతాధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు, గరిడేపల్లి మండల పరిధిలోని ఒక గ్రామ శివారులో ఉండి జన సంచారం తక్కువగా ఉండటంతో సదరు విద్యాసంస్థలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నా దిక్కే లేకుండా పోయిందన్న ఆరోపణలు వస్తున్నాయి. జరుగుతున్న ఈవిషయాలపై ప్రశ్నించే వారే లేకపోవడంతో ఆ..కీచక సార్లకు అడ్డేలేకుండ పోయిందని సంబంధిత విద్యాసంస్థలోని విద్యార్థులు,కొంతమంది అధ్యాపకులు ఆవేదన చెందుతున్నారు.ఈతతంగం నడుపుతున్న సార్లకు సహకరిస్తున్న కొంతమంది సిబ్బంది ట్రైంకు రాకపోయినా పాఠాలు చెప్పకపోయినా ఎలాంటి ఇబ్బంది ఉండకపోగా వీరి ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయ్యిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిషయాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కళాశాలలో విద్యార్థులను వ్యక్తగత విచారణ చేపడితే మరిన్ని కళ్లు చెదిరే వాస్తవాలు బయల్పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి ఈ కీచకపర్వంలో నిజాలను నిగ్గుతేల్చాలని పలు విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, తల్లిదం డ్రులు కోరుతున్నారు.

# పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికల హడావిడి

(మొదటి పేజీ తరువాయి..)

1వ తరగతి నుండి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులచే ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలకు ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు సైతం ఆయా మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ నెల 20న ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. అదే రోజు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నోటీస్ బోర్డులపై తల్లిదండ్రుల జాబితాను మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శిస్తారు. 22, 23న జాబితాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అభ్యంతరాల ఫిర్యాధులను అందజేయాల్సి ఉంటుంది. ఈ నెల 24న తల్లిదండ్రుల తుది జాబితాను, ఉదయం 11 గంటలకు ప్రదర్శిస్తారు. ఈ నెల 29న ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక, నూతన ఎస్ఎంసిల ఏర్పాటు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుంది. అదే రోజున నూతన ఎస్ఎంసి సభ్యులచే చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక జరుగుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఎంసి తొలి సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో విద్యాశాఖ అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహిస్తారు. 2019 నవంబర్‌లో ఎన్నికలు జరిగాయి. కాల పరిమితి ముగిసినప్పటికీ మరో రెండేళ్ల పాటు ఉన్న కమిటీలకు పదవీ కాలాన్ని పొడిగిస్తూ వచ్చారు. పాఠశాలల్లో విద్య ముగించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులే ఇంకా కమిటీల్లో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో నూతన కమిటీల ఎన్నికలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా 1-8 తరగతుల్లో ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకుంటారు. ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలి. ఎన్నిక ఏకగ్రీవం కాకపోతే చేతులెత్తే పద్దతిలో ఎన్నిక నిర్వహిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభ్యుడిగా ఉంటాడు. అంతే కాకుండా స్థానిక కార్పోరేటర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్త, హెల్త్ వర్కర్, మహిళా సమాఖ్య అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థల నుండి ముగ్గురికి తక్కువ కాకుండా ఎంఈవో కోఆప్షన్ మెంబర్స్‌ను ఎంపిక చేస్తారు. ప్రైమరీ పాఠశాలల్లో 15 మంది, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 21 మంది సభ్యులు ఉంటారు. ఎన్నికైన సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఓటింగ్ నిర్వహిస్తారు. పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసి కమిటీలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. రెండేళ్లుగా ఎదురుచూస్తు న్న వారికి ఎన్నికలు నిర్వహిస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గృహ నిర్మాణాల శాఖలపై మంత్రి పొంగులేటి సమీక్ష



**ఖమ్మం,జనవరి 19, ప్రభాతవార్త :**

సచివాలయంలో గృహ నిర్మాణ శాఖలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రాజీవ్ స్వగృహంలో బాగమైన గృహ నిర్మాణాలకు సంబందించిన సమీక్ష సమావేశంలో అంశాలపై శుక్రవారం చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, ప్రత్యేక కార్యదర్శి విజయేంద్రబోయి, ఇంజనీరింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త :**



గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు డి మధుసూదన్‌నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఈ నెల 26న పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సందేశం తయారుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ స్టేజి ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, జాతీయతాభావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వివిద శాఖలు నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మీద స్టాల్స్ ఏర్పాటు, లబ్దిదారులకు ఆస్తుల పంపిణీకి కార్యాచరణ చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వివి అప్పారావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుమ, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్, జిల్లా ఉపాధికల్పనాధికారి కె శ్రీరామ్, మత్స్యశాఖ ఏడి ఆంజనేయస్వామి, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుమనోహర్‌రావు, జిల్లా రవాణా శాఖ అధికారి గౌస్‌పాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి అనసూయ, కార్మిక శాఖ అధికారి వెంగమాంబ, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, ఎసీపీ గణేష్, ఇతర శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ జూనియర్ కళాశాల ఖమ్మం, సీఓఈ దమ్మపేట, సీఓఈ కిన్నెరసాని, సీవోఈ భద్రాచలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుండి మాత్రమే అంతర్జాలం (ఆన్‌లైన్) ద్వారా ధరఖాస్తులు కోరుబడుతున్నాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్‌జైన్, ఖమ్మం రీజియన్ గిరిజన గురుకుల విద్యాలయాలు ప్రాంతీయ సమన్వయాధికారి (ఆర్‌సీఓ) తునికి వెంకటేశ్వరరాజు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మార్చి -2024లో 10వ తరగతి పరీక్షలకు హాజరు కాబోవు విద్యార్థులు మాత్రమే తమ ధరఖాస్తులను ది.05.02.2024లోపు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుకోవాల్సి ఉంటుందని, ధరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు పై కళాశాలలన్నింటికి ఒకే ప్రవేశ పరీక్షను అనగా లెవెల్ -1, ది.18.02.2024న, లెవెల్ -2ను 10.03.2024న నిర్వహి ంచబడునని, ఈ కళాశాలల నందు ప్రవేశం పొందిన విద్యార్థులకు అన్ని ఉచిత సౌకర్యాలతో పాటు ఐఐటి/జేఈఈ/నీట్/ఎంసెట్/క్లాట్ ఎంసెట్‌లలో సీట్లు పొందుటకు అవసరమైన ప్రత్యేక కోచింగ్, స్టడీ మెటీరియల్, ప్రత్యేక ప్రణాళికలతో నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కళాశాలల్లో ప్రవేశం పొందుట కు కావాల్సిన పూర్తి సమాచారం కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీటీడీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవి.ఇన్ నందు గాని లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో గాని సంప్రదించాలని సూచించారు. కావున గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# వార్త చీఫ్ బ్యూరో వెంకట నర్సయ్యకి మాతృవియోగం

**ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త**



వార్త జాతీయ దినపత్రిక ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల బ్యూరో చీఫ్ వెంకట నర్సయ్య మాతృమూర్తి ఇంజం దుర్గమ్మ(77) శుక్రవారం తుది శ్వాస విడిచారు. కొంత కాలం గా ఆమె అనారోగ్యంతో పట్ట ణంలోని ఓ ప్రముఖ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ఆరోగ్య పరిస్థితి విషమించి కన్ను మూసారు. ఆమె మృతి సమాచారం తెలిసి బంగారయ్య నగర్(వికలాంగుల కాలనీ)లోని ఆమె నివా సానికి చేరుకుని వార్త యాజమాన్యం, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. శనివారం అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నడికూడలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన వికెఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత వెలగపూరి కరుణాకర్‌రావు

*గుర్రంపోడ్, జనవరి 19, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామంలో నడికూడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వికెఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత వెలగపూరి కరుణాకర్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక సర్పంచ్ మహమ్మద్ పెద్ద సత్తార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గ్రామాలలోని యువకులు క్రీడల ద్వారా స్నేహ పూరిత వాతావరణం ఏర్పరచుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నడికూడ ఉపసర్పంచ్ మాదనబోయిన అరుణకేశవులు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాదనబోయిన నాగమణి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు టంగుటూరి సురేష్, మండల నాయకులు వెలగపూరి రాంబాబు రావు, టంగుటూరి సాగర్, మహమ్మద్ ఖలీల్, తరి, శివ, గుండెబోయిన శ్రీను, బైరెడ్డి తిరుమల్‌రెడ్డి దాసరిసైదులు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు టంగుటూరి సాయికుమార్, షేక్, జానీ, షేక్ మజీద్, బైరెడ్డి, నాగిరెడ్డి, లతీఫ్, శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

-తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి, జనవరి 19 (ప్రభాతవార్త:*



పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమె ్మల్యే మందుల సామేలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిరుద్యోగులకు ఏ ఒక్క ఉద్యోగం రాలేదన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీగుండగాని కవితరాములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన డివిజనల్ లెవెల్ పోస్టల్ ఎగ్జిబిషన్స్

*నల్లగొండ అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:*




నల్లగొండ పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో నాల్‌పెక్స్ 2024 డిస్ట్రిక్ లెవెల్ పిలాటెలిక్ ఎగ్జిబీషన్ రెండవ రోజు శుక్రవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ డిఎస్పి ఎం.శ్రీధర్‌రెడ్డి, టూ టౌన్ సిఐ నాగదుర్గ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీల కాంపి టీషన్ పోస్ట్ కార్డ్ రైటింగ్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పిల్లలను సత్కరించారు. ఈకార్యక్రమానికి పోస్టల్ డివిజనల్ సూపరిం టెండెంట్ కె.రఘునాథస్వామి అధ్యక్షతన వహించారు.వివిధ పోస్టల్ సిబ్బంది రవి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిబాబు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం : వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 15వ వార్డులో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం వార్డు కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంక టయ్య తో కలిసి ప్రారంభించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలపై పర్యటించి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్క రించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలె నాగరాజు, అంతటి విజయలక్ష్మీ బాలరాజు, నాయకులు రావుల సా ్వమి, ఊదరి సురేష్, బొజ్జ బుచ్చయ్య, అంతటి విష్ణు, గ్యార కృష్ణ, ఊదరి మహేష్, ఇప్ప రములు, ఊదరి చంద్రయ్య, శరత్, యాదయ్య, శామకూర యాదయ్య, బత్తుల లింగసా ్వమి, ఇప్ప వెంకటేశం, గడ్డం నాగరత్నం తదితరులున్నారు.

## క్రీడాదుస్తులు పంపిణీ చేసిన వంగూరి దామోదర్

*నాగారం, ప్రభాతవార్త:*

నాగారం మండల పరిధిలోని ఈటూరు జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 137 మంది విద్యార్థులకు రూ.70,000 విలువ చేసే క్రీడా దుస్తులు టెక్నో డీడ్ ఐటీ చైర్మన్ వంగూరి దామోదర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందు తుందని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సాల్వాతో వంగూరి దామోదర్‌ను సత్కరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, హెచ్ఎం ప్రభాకర్, ఉప సర్పంచ్ సోమన్న, వెంకట్ రెడ్డి, వెంకట బిక్షం, పాఠశాల చైర్మన్ యాదగిరి, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బంధు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రైతులు : బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త*



రైతు బంధు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని, రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని మండల మాజీ రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్న రైతు బంధు నిదులు సకాలంలో అందకపోవడంతో రైతులు తమ పంటల సాగు విషయంలో తీవ్రంగా కలత చెందుతున్నారన్నారు. రైతాంగం ఇప్పటికే తమ ఆగు పనుల్లో నిమగ్నమై ఉన్నారని, రైతు బంధు సహాయంను వెంటనే అందించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభత్వుం ఏర్పడి 50 రోజులు గడుస్తున్నా రైతు బంధు నిధులు మాత్రం మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. పథకాల పేర్లు మార్చడం కాకుండా వాటిని అమలు చేస్తేనే ప్రజలు గుర్తిస్తారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి ఆలస్యం, నేడు రైతు బంధు నిధుల విడుదలకు కదూఆ ఆలస్యం చేస్తు ్తందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని, లేని పక్షంలో గ్రామ గ్రామాన రైతులను సమీకరించి ప్రభుత్వానికి సెగ తాకేలా నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## బిసి గణన తర్వాతే సర్పంచు ఎన్నికలను నిర్వహించాలి

*చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త*

బిసి గణన చేసిన తర్వాతనే సర్పంచు ఎన్నికలను నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్ర వారం బిసి యువజన సంఘం నియోజవకర్గ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి జనాభా ప్రాతిపధికన స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లు కేటా యించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు మునుకుంట్ల సత్య నారాయణ, సుర్వి యాదయ్య, సిలివేరు శ్రీను, ఆదిమూలం శంకర్, సుర్వి నర్సింహాగౌడ్, ఆలె చిరంజీవి, శ్రీనివాస్, సంతోష్, సుర్వి సురేస్, గంగాపురం హరిశంకర్, బొల్లెపల్లి లక్ష్మణ్, కొప్పు రామకృష్ణ, శ్రీనివాస్, లింగస్వామి, సతీష్, కిషోర్, శ్యామ్, పవన్, శివ, సాయిరాం, నవీన్, ప్రవీణ్ తదితరులున్నారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF. No: 433 OF 2022
BETWEEN:
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/ Branch Manager.
...Disputant
and
**Mr. M. Narsimha Goud & Others**
...OPPONENTS
**3. Mr. Kolukulapalli Salaiah,** S/o K. Venkaiah, DOB: 15.12.1970, Occ: Prop. M/s Sri. Raghu Vendra Digital Photo Studio, H.No.4-2 (New), 6-114 (Old), Main Road, Koyyalagudem, Choutuppal (M), Yadadri Bhongir Dist-508252, Mob.No. 9848054672.
**4. Mr. Keerthi Sanjeev,** S/o K. Shivaiah, DOB: 19.06.1984, Occ: Property Holder, R/o H.No.7-168, Pragathi Nagar Colony, Bhoodhan Pochampally, Yadadri Bhongir Dist-508284. Mob.No. 9246968666.
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.13,18,738/-** (Rupees Thirteen Lakhs Eighteen Thousand Seven Hundred and Thirty Eight only) same is posted to **30/01/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will beheard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR//
Sd/- FOREMAN/ SR.BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

## విజేతలకు బహుమతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

*మునగాల, జనవరి 19 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14న సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి బహుమతులను అందజేశారు. అదే విధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 600 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని ఘనంగా పట్టు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భాదితునికి ఆర్థిక సహాయం అందజేసిన పందిరి ఫౌండేషన్

*మునగాల, జనవరి 19 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన దేవరం నర్సిరెడ్డి తన ఇంటి మీద నుండి ప్రమాదవశాత్తు కిందపడిపోయి అనారోగ్యానికి గురై అచేతన స్థితిలో ఉన్నారు. విషయాన్ని తెలుసుకున్న పందిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పందిరి నాగిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి ఇమ్మడి సతీష్‌బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు సహాయం చేయడంతో పాటు రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్ రావు, గ్రామ సర్పంచ్ పందిరి కళావతి నాగిరెడ్డి, సభ్యులు శ్రీపల్‌రెడ్డి, సైదులు, రాంపంగు సైదులు, నాతల వెంకటరెడ్డి, రణబోతు శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ఇందిర రామకృష్ణ, ఉప్పలవంచు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభలు

*నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)*

2024-25 సంవత్సరానికి గాను వార్షిక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసేందుకు గాను మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. నడిగూడెం, రామాపురం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో గ్రామసభలు సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగాయి. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. కార్యాచరణ ప్రణాళికలు రూపొందించిన పనులు చేపట్టేందుకు గాను నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. ప్రధానంగా పక్కా పనులు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సయ్యద్ ఇమామ్, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, గుజ్జా అనసూర్యమ్మ, దేవబత్తిని వెంకటనర్సయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ ఎన్నిక

*మునగాల, జనవరి 19 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని నారాయణగూడెంలో తెలంగాణ ఆల్ సీనియర్స్ సిటిజన్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పల్లె రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొలుకులపల్లి సంజీవరావు, సహాయ కార్యదర్శిగా దాసరి వీరయ్య, కోశాధికారిగా అన్నెం పెద వీరారెడ్డి, ఈసీ మెంబర్‌గా గోపిరెడ్డి ధనమ్మ, కార్యవర్గ సభ్యులుగా పల్లె అక్కమ్మ, అన్నెం పెద్ద లక్ష్మమ్మ, కరూ ఎరపు వెంకటయ్య, అన్నెం చినవీరారెడ్డి, దాసరి కామేశ్వరిలను ఎన్నుకున్నారు.

## ఆలయ నూతన కమిటీ ఎన్నిక

*మునగాల, జనవరి 19 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ నూతన అధ్యక్షులుగా తూముల వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, కొప్పుల వెంకట నర్సింహరెడ్డి, గౌరవ సలహాదారులుగా కాసర్ల కోటేశ్వరరావు, చింతకాయల ఉపేందర్‌లతో పాటు కమిటీ ఉపాధ్యక్షులుగా ఉప్పుల జానకిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంధం అంజయ్య, సహాయ కార్యదర్శులుగా వేట శేఖర్, కుప్పిరెడ్డి నవీన్‌రెడ్డి, కోశాధికారి మరువాడ ఆంజనేయశర్మలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## మొక్కల సంరక్షణకు చర్యలు


*నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)*



మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం గ్రీన్‌డే నిర్వహించారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీళ్లు పోశారు. వేసవి కాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఎండిపోకుండా చూడాలని ఎంపిడిఓ సయ్యద్ ఇమామ్ కోరారు. గ్రామాల్లో హరితహారం కింద నాటిన మొక్కలకు నీరు పోసేందుకు గాను ప్రతి శుక్రవారం గ్రీన్‌డే నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయితీలకు సంబంధించిన ట్యాంకర్ల ద్వారా నీటిని మొక్కలకు పోస్తూ సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణభారతి ట్రస్టు సేవలు అభినందనీయం

*కోదాడ రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)*



అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్విఘ్నంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాలుగవ రోజు దాతలు కోదాడ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మంత్రిప్రగడ శ్రీధర్, స్కూల్ విద్యార్థుల సౌజన్యంతో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్ చేతుల మీదుగా 250 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణభారతి ట్రస్టు సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, అధ్యక్షులు గాధంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు, జాయింట్ సెక్రటరీ కాటేపల్లి నర్సింహరావు, యాదా శ్రీనివాసరావు, యాదా సుధాకర్, పుల్లఖండం సాంబశివరావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామారావు, వెంపటి ప్రసాద్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

*కోదాడ రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)*

2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి గాను నేడు కోదాడ పట్టణంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. నల్లగొండ జిల్లా చలకుర్తిలోని జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి గాను నేడు కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీనియర్ హైస్కూల్‌లో 216, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 201 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి

*నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)*



పట్టభద్రులంతా జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు గాను ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని నిరుద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ బెల్లం కొండ నవీన్‌గౌడ్ కోరారు. నవంబర్ 1, 2020కు ముందు పట్టభద్రులైన వారంతా ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసు కోవాలన్నారు. తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ఫామ్-18తో ఓటర్ ఐడి, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, డిగ్రీ, డిప్లొమా సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, ఈ మెయిల్‌కు సంబంధించిన జీరాక్స్ ప్రతులతో ఫిబ్రవరి 6లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. పట్టభద్రులంతా అవకాశాన్ని చేజార్చుకోవద్దన్నారు.

## అర్హులంతా ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)*

2024, జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆర్డీవో సూర్యనారాయణ సూచించారు. అర్హులందరూ ఫారం - 6 ద్వారా ఈ నెల 20, 21 తేదీలలో బిఎల్‌వోల వద్ద ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అదే విధంగా 2020, నవంబర్ 1 నాటికి గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## శతాధిక వృద్ధుడు పాంపాటి వీరయ్య మృతి

### -మృతునికి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ యాదగిరి

*మాద్దులపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):*



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు పాంపాటి వీరయ్య(102) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. పాంపాటి వీరయ్య మృతదేహాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్ తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మృతునిక కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం:**



తోపుచర్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు పాంపాటి వీరయ్య మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబానికి గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వారు సభ్యులు షేక్ రహిమత్, బొప్పని లక్ష్మయ్యలతో పాటు రాచూరి యాదగిరి, పాంపాటి వెంకటయ్య, పాంపాటి శంకర్, పాంపాటి కిషన్, పాంపాటి నాగరాజు, పాంపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అక్షరబ్యాస వేడుకలు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో శుక్రవారం అక్షరబ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్స రాల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య లక్ష్మి భోజనం, కోడిగుడ్లు, స్నాక్స్ అందివ్వడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గర్భవతులు బాలింతలు కూడా అంగన్వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని పాలు, కోడిగుడ్లు, బాలామృతం, ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్ అంజలి, ఆయా సల్మా బేగం, తల్లులు, పిల్లలు తదితరులు హాజరైయ్యారు.

## వేమన పద్యాల ఆవశ్యకత ప్రచారం

కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త



నేటి తరానికి వేమన పద్యాల మరియు జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉందని నల్లొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గౌతమి స్కూల్, రెయిన్‌బో స్కూల్, కృష్ణవేణి స్కూల్, సాయి సిద్దార్థ స్కూల్, బదిరుల పాఠశాలలో వేమన నిగూఢ తత్వార్థ బోధిని గ్రంథాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, మేకల చంద్రమౌళి, మేకల చక్రధర్, నరసింహ, పరమేష్, దైద శ్రీను, జంగయ్య, కవిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



వార్త పత్రిక నూతన 2024 క్యాలెండర్‌ను అడ్డగూడూరు మండల రిపోర్టర్ తలపాక మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డిల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వార్త పత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలో పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అనేక మంది పేద, బడుగు వర్గాల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందుతుందని కొనియాడారు. వార్త పత్రిక మరిన్ని శిఖరాలు అధిరోహించి దినదినాభవృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, తోట కృష్ణారెడ్డి, తోట భాస్కర్‌రెడ్డి, మందుల మహేష్, తోట సాయిరెడ్డి, బాకీ చంటి, మందుల కిరణ్, బాకీ సురేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు లేని వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త



2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు జాబితాలో తమ పేరును తప్పక నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశానుసారం కొండమల్లేపల్లి ఎంపిడిఓ బాలరాజురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20-01-2024 మరియు 21-01-2024 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కానివారు ఓటరు జాబితాలో పేరు నమోదుకు చిరునామా తదితర సవరణల గురించి జిల్లాలో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ గురించి జారీ చేసిన షెడ్యూల్‌లో భాగంగా 20, 21 తేదిలలో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బూత్ లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారం-6 మరియు 8 లతో రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని మరియు ఓటరు నమోదుకు ఓటరు జాబితాలో పేరు నమోదుతో పాటు సవరణలు చిరునామా మార్పులు చేర్పులతో పాటు ఇతర క్లెయిమ్‌లు అభ్యంతర రాలపై దరఖాస్తులను స్వీకరిస్తారని ఆయన వివరించారు. అభ్యంతర రాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గడపగడపకు రాములోరి అక్షింతలు

చింతపల్లి ప్రభాతవార్త:



దశాబ్దాల ఎదురుచూపు తరువాత హిందువుల కల సాకారమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రామ జన్మ భూమి అయోధ్యకు వెళ్ళలేక పోయినా శ్రీ రాముని ఆశీర్వాదం ప్రతి ఇంటికి చేరేవిధంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి సౌజన్యంతో దేశంలోని ప్రతి గడపకు అయోధ్య శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠ అక్షింతలు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా చింతపల్లి మండల కేంద్రానికి చెరుకున్న శ్రీ రాములోరి అక్షింతలను గడప గడపకు అందజేయు కార్యక్రమాన్ని రామ భక్తులు శుక్రవారం బీసీ కాలనీలో ప్రారంభించారు. రాములవారి ఫోటో, కరపత్రం, శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠ అక్షింతలను గ్రామంలో పూరేగింపుగా రామ నామ స్మరణతో భక్తులు, హైందవ కార్యకర్తలు ప్రతి ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెనమోని రాములు, గోవిందు యాదగిరి, నల్లవెల్లి సదానందం, మేకల నర్సింహ, వనమాల వెంకటేష్, గజ్జ అభినవ్, పానుగంటి రాము, గోవిందు రఘు, కొప్పుల శ్రీను, శివ, నరేష్, రామకృష్ణ, ఎల్లంకి రాజు, నరేష్, గూడెల్లి కోటేష్, మహేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలం వితీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల నోడల్ ఆఫీసర్ అడవాల వాణి శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యారంగ అభివృద్ధితోపాటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించటంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు.



ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉపాధ్యాయులు బోధన చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నేరేడు గొమ్ము ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షులు దొడ్డి నరసింహ, సంపత్, స్వరాజ్యలక్ష్మి, చిలుక గోపాల్, సుధీర్ కుమార్, స్వరూప, రాణి, మంజుల, రవికుమార్, వెంకటయ్య, ఇంద్ర శేఖర్ రెడ్డి, మోతీలాల్, రుక్మిణి, శ్రీవిద్య, సుజాత, అన్వర్, బాల్‌రెడ్డి, కిరణ్ కుమార్, కృష్ణవేణి, శ్రీదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

తిరుమలగిరి సాగర్, జనవరి 18, ప్రభాతవార్త:

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోమళ్ల ధనుష్, పానుగోతు నాగరాజులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, పీఈటీ సునిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ నెల 16 నుంచి 18 వరకు ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ పోటీలో జనగాంలోని ధర్మకంచలో నిర్వహించిన కబడ్డీ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం వీరిని పాఠశాల హెచ్‌ఎం, పీఈటీ శాలువాతో సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం నోవా, రెడ్యానాయక్, విజయ్‌కుమార్, పార్వతమ్మ, భాను, మధుసూదన్, విజయ్, భాస్కర్‌రెడ్డి, రాహెల్‌కుమారి, శశిధర్‌రెడ్డి, చంద్రకళ, మోతీలాల్, వెంకటేశ్వర్లు, లచ్చీరాం, నాగరాజులు వారిని శాలువాతో సన్మాని అభినందించారు. ఈ నెల 24 నుంచి 28 వరకు జార్ఖండ్ నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాజరు కానున్నట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు

కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలోని స్వరాజ్ మైదానంలో శుక్రవారం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 206 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగటి జోసఫ్, జిల్లా సామాజిక కార్యకర్తలు, జిల్లా మాల మహానాడు నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు, భూతం సైదులు, రెడ్డిమళ్ల రవి, మేకల వెంకన్న, జిల్లా మహిళ నాయకురాలు కుమారి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# విద్యుత్ షాక్‌కు గురైన బాలింతకు తీవ్ర గాయాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైన బాలింత పుట్ట నిర్మల తీవ్ర గాయాల పాలయింది. వివరాల్లోకి వెళితే రఘునాథపురం గ్రామానికి చెందిన దేవనపల్లి సిద్ధులు చంద్రకళ దంపతుల కుమార్తె అయిన పుట్టి నిర్మల తన భర్త గోపితో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. నిర్మల గోపి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు జన్మించగా మూడవ కాన్పు కోసం తన తల్లిగారి ఇంటికి రఘునాథపురంకు నిర్మల వచ్చింది. మూడో కాన్పులో కూడా ఆడపిల్లకు జన్మనిచ్చిన నిర్మల విశ్రాంతి కోసం రఘునాథపురం గ్రామంలోనే తల్లిగారి ఇంటి వద్ద ఉంది. శుక్రవారం ఉదయం నిర్మల రెండో కూతరు ఇంటి డాబా పైకి ఎక్కగా డాబా పై నుండి కింద పడిపోతుందనే ఆందోళనతో నిర్మల ఆమె తల్లి చంద్రకళలు డాబాపైకి వెళ్లి కిందకు దింపే ప్రయత్నంలో పైన ఉన్న 11 కెవి విద్యుత్ లైను వైరు సమీపంలో వెళ్లగా వారిద్దరూ విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో నిర్మల ముఖం, ఆమె తల్లి చంద్రకళకు స్వల్పంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే వారిని



భువనగిరి ఆసుపత్రికి తరలించగా నిర్మల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ సిబ్బంది పరిశీలించారు. ఎస్సై సుధాకర్ రెడ్డి పోలీసు బృందంతో వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. నెల రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు 11 కేవీ లైన్‌ను గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పరిశీలించారు. గృహాల నిర్మాణాలు పెరిగిపోవడంతో అట్టి 11 కేవీ లైను ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు అక్కడి ఏరియా ప్రజలు సహకరిస్తే వెంటనే లెవెన్ కె.వి లైన్‌ను మార్చనున్నట్లు హామీ ఇచ్చారు.

# సాగర్ గురుకుల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

నాగార్జునసాగర్, జనవరి 19, ప్రభాతవార్త:

2 నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు నెల్లికలు గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ జూనియర్ లెక్చరర్ కృష్ణ ఆధ్వర్యంలో ఏడు రోజుల వరకు శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయనున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ వారం రోజుల పాటు నెల్లికలకు గ్రామపంచాయతీ 7 రోజులు జరగిన పనులు పైన పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించుకుంటే మెదడులో ఉన్నటువంటి ఆలోచన ఆసక్తి వేరు వేరుగా మారుతూ ఉంటాయని అటువంటి సేవా కార్యక్రమానికి పూర్తిస్థాయిలో మానసిక వికాసం జరిగి అన్ని రంగాలలో ముందు ఉండుటకు కావలసిన శక్తి సామర్థ్యాలు సేవారంగం వల్ల లభిస్తాయని తెలిపారు. ఎంజిపిటిబిసిడబ్ల్యూ ఆర్ఎస్ ప్రిన్సిపల్ రజనీకాంత్ నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, ఎంపిపిసుజాత, పాండు నాయక్, నెల్లికల్ ప్రాథమిక పాఠశాల




ప్రధానాచార్యులు గిరిజవాని, నర్సయ్య, మహేష్, గురుకుల కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్‌లు పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



నేతాజీ యువజన మండలి క్రికెట్ టీంకు నేతాజీ యువజన మండలి సభ్యుడు లోడి ఉదయ్ గౌడ్ టీషర్ట్‌లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ యువజన మండలి సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేవిధంగా నేతాజీ యువజన మండలికి వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, యువజన మండలి సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, ఆరే వెంకన్న, తవిటి రాజు, తవిటి మచ్చగిరి, గూడపూరి మహేష్, చిత్తర్ల అనిల్, బత్తిని ప్రదీప్, యాస మహేందర్ రెడ్డి, గడ్డం సతీష్, సుభాష్ రెడ్డి, నాతి మల్లికార్జున్, గడ్డం ఉదయ్, బొడిగ ఉదయ్, సూర్య, నాగార్జున, వంశీ, అభినయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రారంభమైన శుద్ధి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ఆలయాల్లో శుద్ధి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నుండి మొదలయ్యాయి. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజాపేటలోని అన్ని ఆలయాల్లో విశేష కార్యక్రమాలు జరగనున్నాయి. అందులో భాగంగా శుక్రవారం గ్రామాలంకరణ ఆలయాల శుద్ధి ప్రారంభించారు. దేవతామూర్తుల అభిషేకాలను చేపట్టారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం మఠంలో ఆలయ అర్చకులు రామేశ్వర్ దాస్ మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. సోమవారం వరకు అన్ని ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జాల గ్రామ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజాపేట మండలం జాల గ్రామంలో సంకల్ప వికాస్ భారత్ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినాకర్ బాబు, ఏపీజీవీబీ మేనేజర్, మహాలక్ష్మి మెడికల్ హెల్త్ క్యాంప్, వివిధ భాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు గ్రామంలోని, పెద్దలు, యువకులు, రైతులు 150 మంది పాల్గొన్నారు.


# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

జనవరి 01.2024లోపు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని భూధాన్‌పోచంపల్లి మండల తహసిల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. ఈ నెల 20,21వ తేదీల వరకు ఎలక్షన్‌పై స్పెషల్ క్యాంపెయిన్ డే ఉన్నందున సంబంధిత గ్రామాలకు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, కావున కొత్తగా ఓటుగా హక్కును నమోదు చేసుకుని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పాశం భాస్కర్‌ని మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య గౌడ్, మండల ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడు నర్రాముల రామలింగయ్య, యువ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి మజ్జిల నరేష్, యువ మోర్చ మండల అధ్యక్ష, కార్యదర్శులు పిక్క పరుషరాములు, కందుల సంతోష్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు కార్యాలయ పరిధిలో నిరవధిక సమ్మె కార్యక్రమానికి గురువారం ప్రారంభించారు. కాగా ఈ సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ .. జూన్ 2021 నుండి జూన్ 2022 వరకు సంబంధించిన ఎరియర్స్ ఇప్పించాలని, బకాయి ఉన్న జీతాలు త్వరిత గతిన చెల్లించాలని, జీతాలను ప్రతి నెల 5వ తేదీలోగా చెల్లించాలని, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పెంచిన రూ.1000 జీతాన్ని వెంటనే అమలు చేయాలని, మున్సిపల్ కార్మిక సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్‌లను ఇప్పించాలని, మున్సిపల్ పరిధిలోని కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# శ్రీ కోదండ రామాలయం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**నాగార్జునసాగర్, జనవరి 19, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం అయోధ్యలో జరుగు కార్యక్రమాలకు అనుసంధానంగా మన సాగర్‌లో జరుగు కార్యక్రమాల వివరాలను తెలుపుతూ ఉన్న ఆహ్వాన పత్రికను రామభక్త బృందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయం కాలం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు శ్రీరామ నామ సంకీర్తన అనంతరం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



# శ్రీరాముని అయోధ్య పేరుతో ఓట్లు పొందడానికి బిజెపి ప్రయత్నం

### ...సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

***మర్రిగూడ,19జనవరి,ప్రభాతవార్త:***

ప్రజల మౌలిక సమస్యలు నిరుద్యోగం ,పేదరికం పరిష్కరించకుండా కేంద్రం ప్రభుత్వం బిజెపి మతం,శ్రీరాముని అయోధ్య పేరుతో ఓట్లు పొందాలని పథకం ప్రకారం ప్రయత్నిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం రోజున సిపిఐ మండల కమిటి సమావేశం మర్రిగూడ మండలంలో జరిగింది.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ దేశాన్ని కార్పోరేట్ వర్గాలకు అప్పజెప్పే విదంగా దేశ సంపదను దోచిపెడుతూ అప్రజాస్వామిక ,నియంతంత్వ పరిపాలన సాగిస్తున్న బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.మతం దేవుడు వారి వ్యక్తిగత నమ్మకాలని,దీనిని సోమ్ము చేసుకోవాలని బిజెపి ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. లౌకిక సామ్యవాదాన్ని , రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ,ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. జిల్లాలోని



పెండింగ్ ప్రాజెక్టులు, ఎస్ఎల్‌బిసి చర్లగూడెం రిజర్వాయర్‌లను పూర్తి చేస్తే జిల్లా పూర్తిగా సస్యశ్యామలం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేయాలని,వారి త్యాగాలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. ఈ సమావేశానికి బుర్ర శేఖర్ అధ్యక్షతవహించారు. సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి ఆదుల భిక్షంరెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్, మండల పార్టీ నాయకులు ఎరుకల ఎరుకల నిరంజన్ ,రఘుమయ్య,కోమటి రెడ్డి గిరి, ,కొమరయ్య,నరసింహా, లపంగి రవి కుమార్,బాల కిషన్,కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంటు స్థానాన్ని బిసిలకు కేటాయించాలి

***నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:***

2024లో జరగబోయే భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరుపున బిసి సామాజిక వర్గానికి చెందినవారికి కేటాయించాలని బిసి సంఘం జిల్లా నాయకులు జటంగి సతీష్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బిసి నేతైన దూదిమెట్ల బాలరాజు యాదవ్‌కు భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు సీటును కేటాయించాలని బసి వర్గాల తరుపున బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల వీరు యాదవ్, ఎల్లముల పరమేష్, భూతం



ప్రశాంత్, బెజ్జంగి సతీష్, చౌగాని శీనుగౌడ్,నవీన్, మహేందర్,పాల్గొన్నారు.

## కోఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా

***నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:***



మండల కోఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా చేసినట్లు మండలపరిషత్ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ అలీ అబ్బాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల పరిషత్‌లో ప్రోటోకాల్, మండల పరిషత్ నిధుల కేటాయింపు విషయంలో శిలాఫలకాల్లో పేర్లు పెట్టకపోవడం,మండల సర్వసభ్య సమావేశానికి పిలవకపోవడం,తనకు తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో ఈ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.పలుమార్లు ఈ విషయం ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని,మండలపరిషత్ అధ్యక్షురాలు చెప్పినట్టు ఎంపిడివో వింటుందన్నారు.తన రాజీనామా పత్రాన్ని తానే స్వయంగా మండల అభివృద్ధి అధికారికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త: చిట్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 నూతన క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న ,జిల్లా సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్, ప్రధాన కార్యదర్శి కూరకుల సుధీర్, కోశాధికారి నల్ల నర్సిరెడ్డి, దేవనబోయిన సైదులు,మెండే నర్సింహా తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురైన వానరాన్ని రక్షించిన కారోబార్

***నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:***



విద్యుత్ ఘాతానికి గురై స్పృహ కోల్పోయిన వానరాన్ని సిపిఆర్ పద్ధతిని ఉపయోగించి రక్షించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నకిరేకంటి శంభయ్య గ్రామ పంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గ్రామంలో విద్యుత్ తీగలకు తగిలి వానం ఒక్కసారిగా స్పృహ కోల్పోవడం చూశాడు. వెంటనే స్పందించి వానరం దగ్గరికి చేరుకుని సిపిఆర్ పద్ధతిని ఉపయోగించి వానరానికి శరీర మర్ధన చేశాడు. అనంతరం నీటిని తాగించి ఫలాలను అందించి దాని ప్రాణాలను కాపాడి మిగతా వానరాల్లో వదిలాడు.ఆపదలో ఉన్న జంతువు పట్ల మమకారాన్ని చూపించి దాని ప్రాణాలను కాపాడిన కారోబార్‌ను సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ,గ్రామస్తులు ప్రశంసించారు.

## ఓటరు జాబితాలో సవరణ కోసం స్పెషల్ డ్రైవ్

***చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త:***

ఓటరు జాబితాలో పేరు నమోదు, చిరునామా తదితరులు సవరణల గురించి వెల్లి ఈనెల 20,21వ తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ దశరథ, ఎంపిడివో లాజర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ఓటరు నమోదు కాని వారు, ఓటరు జాబితాలో సవరణలకు ఫారం 6,8లతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే సామేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పిఏసిఎస్ చైర్‌పర్సన్



**నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మండల పిఏసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుదాకర్‌రెడ్డి ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల గురించి వివరించి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేను కోరారు.ఇందుకు ఎమ్మెల్యే స్పందించి మండలాభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

***చిట్యాల, జనవరి 19,ప్రభాతవార్త:***

జననాట్యమండలి వ్యవస్థాపకుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేకమైనటువంటి ఉద్యమాలు జైలు జీవితం గడిపి అతి సాధారణ కుటుంబంలో జన్మించి, తన మాట పాటలతో ప్రభుత్వాలను ప్రశ్నించిన గొప్ప గాయకుడు కళాకారుడు గద్దర్ జనవరి 31 జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ పరామర్శ

***చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త:***



మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన వడ్డేపల్లి నర్సమ్మ, 11వ వార్డుకు చెందిన ముప్ప శ్రీనివాస్‌రెడ్డి తల్లి ముప్ప అండమ్మ దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటాలకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాంరెడ్డి, సాగర్ల గోవర్ధన్, నూనె శ్రీకాంత్, కొసనం అశోక్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్నేహితునికి ఆర్థికసాయం అందజేత

***కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త***

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన గుంటోజు ఏడుకొండలు కార్పెంటర్‌గా పనిచేస్తూ వెళ్లి వస్తుండగా రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పనిచేయడానికి శరీరం సహరించక పోవడంతో ఇంటి వద్దనే ఉంటూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అందరు కలిసి రూ.18 వేలను ఏడుకొండలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బత్తుల విజయ్, భూతరాజు సైదులు, వస్కుల శ్రీను, రవి, ఏరుకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

### మాజి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్



**కట్టంగూరు,19జనవరి,ప్రభాతవార్త:** కట్టంగూరు మండల కేంద్రంలో శుక్రవారం కట్టంగూరు బిజెపి మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. లక్ష్మి నరసింహస్వామి ప్రమాద భీమా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి వివరిస్తూ ఒక కుటుంబంలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురై చనిపోతే 5లక్షల నరసన్న భీమా..కుటుంబానికి ధీమా అని తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన ద్వారా 18 కుల వృత్తులకు 5 రోజులు నైపుణ్య శిక్షణ ఇస్తూ రూ. 17500 రూపాయల ఆర్థిక సహాయం ,ఒక లక్ష రూపాయల లోన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి గెలిచి నరేంద్రమోడిని మరోసారి ప్రధానిని చేయాలని, అందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలన్నారు. భారత దేశాన్ని అఖండ భారత్‌గా చేయాలని నరేంద్రమోడి ప్రయత్నిస్తున్నారని, భారత దేశాన్ని ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు విస్తరక్ అఖిల్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, కో కన్వీనర్ ప్రభాకర్‌రావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, పులకరం శంకర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, మండల నాయకులు కారపూడి సాయికుమార్, బొడ్డుపల్లి అంజి, నాగారజు, నవీన్, వినోద్, కృష్ణ,వేంకటాద్రి, యాదయ్య, నర్సింహ, నాయకులు , కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌ల ఆకస్మిక తనిఖీ

### గిర్ధవర్ హబీబ్



**చింతపల్లి ప్రభాతవార్త:** చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులను పారదర్శకంగా అందించాలని పౌర సరఫరాల గిర్ధవర్ ఎండీ హబీబ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణము నెం.32ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు పారదర్శకంగా రేషన్ అందుతుందా? పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేదా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో గ్రౌండ్ రియాలిటీని తెలుసుకున్నారు. దుకాణంలో నిర్వహించే స్టాక్ రిజిస్ట్రేషన్ స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈపాస్ యంత్రాలను, రిజిస్ట్రేషన్ ప్రకారం ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పారదర్శక విధానాన్ని అందించాలన్నారు. డీలర్ యొక్క ఆథరైజేషన్ పరిశీలించి డీలర్లు ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ బియ్యం పంపిణీ చెయ్యాలని ఆదేశించినట్టు తెలిపారు. కార్డు దారుల సమక్షంలో బియ్యం నిల్వలను పరిశీలించి రేషన్ షాపులో సోషల్ ఆడిట్ నిర్వహించినట్టు తెలిపారు. వారివెంట డీలర్ నారాయణ, కార్డు దారులు ఉన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమాలు



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 19 ప్రభాతవార్త**

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహవేణుగోపాలస్వామి దేవాలయంలో శు క్రవారం గోమాతకు ఘనంగా పూజాకార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేవాలయంలో నిత్యపూజా కార్యక్రమాలతోపాటు ప్రతి శుక్రవారం గోమా తకు ఘనంగా గోపూజ కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, వేదుల శ్రీనాథ్, అనీలావిశ్వనాథ్, ముక్కా ప్రదీప్, శంభులింగం, గుండు పూర్ణ చంద్రరావు, మోహన్‌రావు, గార్లపాటి వెంకటయ్య, రామకృష్ణారావు, రాములు, శ్రీధర్, మహేష్, సత్యనారాయణ, ఆలయ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన శేఖర్‌గౌడ్

**రామన్నపేట, జనవరి19 ప్రభాతవార్త**



రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మాజీ డి.సి.సి కార్యదర్శి, మాజి ఎం.పి.టి.సి తాటిపాముల శేఖర్‌గౌడ్ శుక్రవారం కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి నుండి నాగారం మీదుగా వెల్లంకి వరకు రోడ్డు పనులు చేయించాలని, అలాగే వెల్లంకి నుండి చిట్యాల మండలం వెలిమినేడు వరకు రోడ్డు పనులను చేయించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో అపరిష్కృతంగా నెలకొని ఉన్న మౌళిక సదుపాయాలను పూర్తి చేయించాలని కోరినట్లు శేఖర్ తెలిపారు. రాబోయే మార్చి బడ్జెట్‌లో ప్రపోజల్ పెడ్తానని మంత్రి చెప్పినట్లు పేర్కొన్నారు.

## వార్డు అభివృద్ధే ధ్యేయం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 3వవార్డ్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఆ వార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 3వవార్డ్‌లో వీది లైట్ల మరమ్మతు, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులతోపాటు అనేక అభివృద్ధి కార్య క్రమాలు పూర్తి చేశామన్నారు. పట్టణంలోనే ఆదర్శవార్డుగా 3వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధిలో మౌ లిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు.

## ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**మునగాల, జనవరి 19 ప్రభాతవార్త**

2024, జనవరి 1 నాటికి 18 స ంవత్సరాలు నిండిన వారంతా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీలలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ నమోదు శిబిరం నిర్వహిస్తున్నందున అర్హులందరూ ఫారం - 6 ద్వారా ఈ బిఎల్‌వోల వద్ద ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు, చిరునామా తదితర సవరణలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా శాసనసభ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక కేంద్రానికి మార్పునకు కూడా అవకాశం కల్పించినట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 2020, నవంబర్ 1 నాటికి గ్రాడు ్యయేషన్ పట్టా పొందిన వారు పట ్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## సభ్యుల గైర్హాజర్‌తో వీగిన అవిశ్వాసం..

### పాతపాలకమండలి యదాతధంగా కొనసాగింపు

### పటిష్టమైన భద్రత మధ్య పాక్స్ ప్రత్యేక సమావేశం



**తడకమళ్ల(మిర్యాలగూడరూరల్) జనవరి 19 ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పాక్స్) పాలక మండలిపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభ్యులెవరూ హాజరుకాకపోవడంతో వీగిపోయింది. శుక్రవారం స్థానిక పాక్స్ కార్యాలయంలో జిల్లా సహకార అధికారి అర్.కిరణ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశంలో నిర్ణీత సమయం ఉదయం 10:గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సభ్యులు ఎవరు సమావేశానికి హాజరుకాకపోవడంతో సమావేశం వీగిపోయినట్లు అయన ప్రకటించారు. సహకార పరపతి సంఘం 13 మంది సభ్యులకు గాను 9మంది సభ్యులు గత నెల 20న బారాస, సిపిఐఎంలకు చెందిన చైర్మన్ సంజీవరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లుపై అవిశ్వాస తీర్మాణాన్ని ప్రతిపాదిస్తూ జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదును పురస్కరించుకొని ఈనెల 18న అవిశ్వాస తీర్మానం జరగనున్నట్లు సభ్యులకు నోటీసు ద్వారా సమాచారం అందించారు. జిల్లా అధికారి అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశంలో నిర్ణీత సమయానికి సభ్యులు ఎవరు హాజరుకాకపోవడంతో సహకార చట్టం బైలా ప్రకారం పాతపాలక మండలినే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దీంతో అవిశ్వాసాన్ని ప్రతిపాదించిన అధికార పార్టీకి భంగపాటు తప్పలేదు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ముందస్తుగా మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి పర్యవేక్షణలో స్థానిక రూరల్ పోలీస్ వలయాధికారి ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐలు 50మంది, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సహకార జూనియర్ అసిస్టెంట్ సుబాష్, సీఇఓ అనంతుల నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివపార్వతుల హుండీ లెక్కింపు

### రూ.5లక్షల 33వేల 246లు రాబడి



**మేళ్లచెరువు జనవరి 19 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం కానుకల హుండీలను లెక్కించారు. హుండీల ద్వారా రూ.5 లక్షల 33వేల 246లు రాబడి వచ్చింది. ఇట్టి రాబడిని ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార ్యక్రమంలో దేవాదాయశాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాకునూరు భాస్కరరెడ్డి, ఇరిగెల పోలిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, కటకం కేశవరావు, కొప్పురావూరి సుబ్రహ్మణ్యంతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు ఈనెల 20,21 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం

**కేతేపల్లి, జనవరి 19, ప్రభాతవార్త:** ఓటర్ నమోదుకు ఈనెల 20వ తేది మరియు 21 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నది. 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కానివారు ఓటరు జాబితాలో పేరు నమోదుకు, చిరునామా తదితర సవరణల గురించి జిల్లాలో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రకటన తెలిపారు. బూత్‌లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారం 6మరియు 8లతో రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

# తడకమళ్ల పిఎసిఎస్ అవిశ్వాసం వీగిపోవడం కాంగ్రెస్‌కు చెంపపెట్టు

### మాజీ జిల్లారైతుబంధుసమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



**మిర్యాలగూడ రూరల్, జనవరి 19 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసాల పెరిట స్థానిక సంస్థలను దక్కించుకోవాలనే కుట్రలకు తెరలేపుతుందని మాజీ జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రశాంతంగా సాగిపోతున్న స్థానిక పాలకవర్గాలను తమ అధికారబలంతో వక్రమార్గంలో కాంగ్రెస్ నాయకులకు కట్టబెట్టేందుకు మెజార్టీ లేకపోయినప్పటికీ అవిశ్వాసాల పేరుతో గందరగోళం సృష్టిస్తుందన్నారు. అప్పుల్లో ఉన్న సొసైటీని లాభాలలోకి తీసుకొచ్చిన తడకమళ్ల పిఎసిఎస్ పాలకవర్గాన్ని మార్చేందుకు కాంగ్రెస్‌పార్టీకి చెందిన డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందన్నారు. ఇదీ జిల్లా మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యేకు చెంపపెట్టన్నారు. రైతులపై రాజకీయాలు చేయవద్దన్నారు. జిల్లా నాయకులు అభివృద్ధి పనులు మానుకొని అడ్డదారుల్లో ఇప్పటికే నల్లగొండ మున్సిపాలిటీ, వెలిమినేడు పిఎసిఎస్‌లను దక్కించుకున్నారని, దానిలో భాగంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ల పిఎసిఎస్‌ను కూడా దక్కించుకునేందుకు చేసిన కుట్రలు ఫలించక అభాసుపాలయ్యారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, వైస్ఎంపిపి అమరావతి సైదులు, మోహన్‌గౌడ్, శేఖర్‌రావు, రవి, నాగయ్య, బిక్షం, వెంకటయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువులలో పూడికలను తొలగించి సాగర్ నీటితో నింపాలి



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోగల చెరువులకు, కుంటలలో పూడికలను తొలగించి, సాగర్ నీటితో నింపి చెరువుల హద్దులు తెలుపుతూ హద్దురాళ్లను ఏర్పాటు చేయా లని మత్స్య పారిశ్రామిక సహకారసంఘం పట్టణ అ ధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. శు క్రవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి న లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మత్స్యపారిశ్రామిక సహకారసంఘం పట్టణ కమిటి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణపరిధిలో సుమారు వెయ్యి కుటుంబాలు ఆధారపడి ఉన్నటువంటి అల్లకసింగారికుంట, బట్టవారికుంట, పోతినేనికుంట, ఊరచెరువు, పోతులూరి కుంటలు ఉన్నాయని, వెంటనే ఈ చెరువుల్లో పూడికలు తొలగించి వచ్చే వేసవిలో చెరువులు నింపి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధం గా మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మాణం చేస్తున్న ఊరచెరువు పనులను వెంటనే పూర్తి చేయాలని, నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో పూడిక, చెట్లను తొలగించి చెరువులను అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు.. చేపపిల్లల సరఫరాను సొసైటి ద్వారా మాత్రమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతకా యల రాము, శీలం వెంకన్న, మల్లయ్య, సీతారాములు, నర్స య్య, గోపమ్మ తదితరులున్నారు.

# ఓటర్ల నమోదుకోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమం

### 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

### ఆర్‌డివో జగదీశ్వర్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**



స్పెషల్ సమ్మర్ రివిజన్‌లో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో హుజూర్‌నగర్ నియోజకవర్గస్థాయిలో అన్ని గ్రామాలలో ఓటర్ల నమోదుకోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌డివో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శు క్రవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్‌డివో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బూత్‌స్థాయి అధికారులందరు వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఉండి ఓటర్ నమోదుకోసం, మార్పులు, చేర్పులకోసం దరఖాస్తులు సీ వ్కరించాలన్నా రు. ఈ విషయంలో బిఎల్‌వోలపై పర్యవేక్షణ కొరకు సూపర్‌వైజర్‌లను నియమించడం జరిగిందన్నారు. సూపర్‌వైజర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి బిఎల్‌వోలకు వచ్చి న అప్లికేషన్ల వివరాలను సేకరిస్తారన్నారు. అంతేగాకుండా ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవో, తహసిల్దార్లు బూ త్ స్థాయిలో పర్యటించి పరిశీలన, అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జనవరి 1వ తేది నాటికి కొత్తగా 18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు చేయడ ంలో బిఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా పనిచేసి ఓటర్ నమోదు సక్రమంగా నిర్వహించాలన్నా రు. అలాగే ఎవరైనా చనిపోయిన ఓటర్లు ఉంటే వారి వివరాలు, డబుల్ ఓటర్ల వివరాలు కూడా నమోదు చేసి అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని తొలగించ డం చేయాలన్నారు.

# సంచార పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల రైతులకు సంచార పశువైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని రైతులు తమ పశువులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా సంచార పశువైద్యసేవలను సద్వినియోగ ం చేసుకోవాలని జివికెఈఎంఆర్ఐ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భగీష్ మిశ్రా అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని జిల్లా పశుసంరక్షణ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్, ఎమర్జన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సోమేశ్వర్ ఆధ్వర్యంలో 1962 సంచార వాహన పశువైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భగీష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లా పరిధిలో మొత్తం నాలుగు 1962 పశువైద్య సంచార వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ సంచార పశువైద్యసేవలను సద్వినియోగం చేసుకొని వారి పశువుల ఆరోగ్యాలను కాపాడుకొని పశుసంపదను గణనీయంగా పెంచాలని కోరారు. పశుసంపదను పెంచితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం జిల్లాలో అందిస్తున్న సంచార పశు వైద్యసేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించడానికి సిబ్బంది కృషిచేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో సంచార పశువైద్య సిబ్బంది డాక్టర్ ప్రశాంత్, నజీర్, నగేష్, గోపి తదితరులున్నారు.

# ప్రణాళిక సమావేశంలో శ్రద్ధగా పాల్గొనాలి

**మేళ్లచెరువు జనవరి 19 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోఈనెల 20న శనివారం ఉదయం జరుగు మండలస్థాయి సమావేశంలో గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రణాళిక, మండల ప రిషత్ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాల గురించి జరుగు మండల సభలో మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అని న్ గ్రామాల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని శు క్రవారం ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ కోరారు.

# లయన్స్‌క్లబ్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం స్థానిక వర్షితహాస్పిటల్‌లో లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేగా ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేద మధ్య తరగతి ప్రజలను అదుకునేందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం కర్నాటి రమేష్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ కల్బ్ ద్వారా విస్తృతంగా సేవలందిస్తామని, ఐదువేల నోట్‌పుస్తకాలను ఎమ్మెల్యేకు అందజేయనున్నట్లు తెలిపారు. సుమారు 600మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్షిత హాస్పిటల్ చైర్మన్ కూటాల రాంబాబు, ప్రముఖ డాక్టర్లు రమాకాంత్‌రెడ్డి, డాక్టర్ అమన్‌చంద్రపాండే, ఎల్.రోహిత్‌రెడ్డి, నివాళిక, క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ కెవెన్‌ప్రసాద్, ముక్కాపాటి వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ జాడి రాజు, అనంతరెడ్డి, దివ్యాంగుల చైతన్య అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, గుండా రాంబాబు, కౌన్సిలర్లు జానీ, జావిద్, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమావేశం వెంగల్‌రెడ్డి, నారాయణరెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్ర ంలో పేదలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధరణిలోఉన్న మోసాలను సరిదిద్దాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పంచాయితీరాజ్ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని, లేనిఎడల సిపిఎం పార్టీ ఆధ్వర ్యంలో నిరవధిక ఆందోళన నిర్వహిస్తామన్నారు. బూరుగడ్డ, సీతారాంపుర ం గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి మాదూరి నర్సింహాచారి, తంగెళ్ల వెంకటచ ంద్ర, నూకల లక్ష్మినర్సింహ, శాఖమూరి శేషగిరిరావు, గోపరాజు, వెంగల్‌రెడ్డి, మట్టారెడ్డి, పూర్ణావతి, శ్రీను, స్వామి, బిందు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న మద్యం, మాంసం బంద్ చేయాలని విజ్ఞప్తి

**నేరేడుచర్లటౌన్ జనవరి 19 ప్రభాతవార్త**

ఈనెల 22న అయోధ్యలోని రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేస్తున్న సందర్భంగా గ్రామాలలో మద ్యం, మాంసం బంద్ చేయాలని అయోధ్య తీర్ధ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, పాల్వాయి రమేష్, మాజీ సర ్పంచ్ కొణతం సత ్యనారాయణరెడ్డి, శివాలయ కమిటి చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు. 500 సంవత్సరాలుగా కోట్లాది మంది హిందువులు అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేపట్టి రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయాలని ఎదురు చూశారని, ఈనెల 22న ఆ శుభ గడియలు వచ్చిన నేపధ్యంలో నేరేడుచర్ల పట్టణ, మండలంలోని చికెన్, మటన్, చేపలు తదితర మాంసాహారాలతోపాటు మద్యానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సఫావత్ రాము, తాళ్లూరి రమేష్, ఉరిమల్ల రామ్మూ ర్తి, కొణతం నాగిరెడ్డి, తాటికొండ శ్రీనివాసరెడ్డి, మాశెట్టి మోహన్, పారేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఆత్మకూర్,19జనవరి,ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని పాతర్ల పహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతర్ల పహాడ్ ఎక్స్ రోడ్ విజయనగర్ కాలనీకి చెందిన రావుల చిన్న వీరయ్య(45) పాత ఇనుప సామాను బేరం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మానసికంగా కృంగిపోయి గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో ఉండగా, గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరిలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

## మైనార్టీ గురుకుల ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ,19జనవరి,ప్రభాతవార్త:



2024-25 విద్యా సంవత్సరానికి గాను దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల కొరకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సయ్యద్ సాదిక్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఖాదర్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో నూతన అడ్మిషన్లు ,6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న మైనార్టీ సీట్ల భర్తీ, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి గ్రూప్‌లలో నూతన అడ్మిషన్‌ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఆసక్తి , అర్హతగల వారు ఈ నెల 18వ తేదీనుండి ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో సంబందిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు మీసేవా కేంద్రాలు, మైనార్టీ గురుకుల పాఠశాలలు, మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ వర్ధంతి

దేవరకొండ,19జనవరి,ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణంలో మాజి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి శేఖర్ 22వ వర్ధంతిని శుక్రవారం ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అలుపెరగని పోరాటయోధుడు విద్యార్థుల హక్కులకోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఒక వీరుని బలిదానం ఎన్నటికీ వృథా కాదని, ఆయన ఆశయ సాధన కోసం సంఘం పునరంకితమై మరిన్ని పోరాటాలు , ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని , పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్, ఉపాధ్యక్షులు శివ, గర్ల్స్ కన్వీనర్ బాసవాడ శైలజ, జిల్లా నాయకులు వట్టికోటి శ్రీకాంత్, నాయకులు నాయక్,సిద్ధార్థ, వరికుప్పల ఆంజనేయులు, కంపల్లి భాను, బొడ్డుపల్లి ఆంజనేయులు, మధు, నవీన్, అఖిల, అనూష, పూజ, అంజలి, మాధవి, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




## యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి

### యువనాయకునికి ఘన సన్మానం

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త



యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి తాను ఎల్లవేళలా ముందుంటానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చల్లా తేజ అన్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో యువతకు ఆయన తన సొంత నిధులతో క్రికెట్ ఇకట్లను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.నార్కట్‌పల్లికి విచ్చేసిన ఆయనను మండల నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్ కార్యాలయానికి రాగా ఆయనను శ్రీనివాస్ మరియు మండల నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం హమాలీవాడ కాలనీ వాసి జటంగి నర్సింహ్మ మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక యువత, రాజు, చందు, వెంకట్, నరేష్, మహేశ్ పాల్గొన్నారు.

## బలవన్మరణానికి పాల్పడి వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త



తెలిసిన వారి ఇంటిలో పని ఉండి వెళ్ళి అక్కడే ఉరి వేసుకుని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పానగల్లు రోడ్డు నందీశ్వర కాలనీకి చెందిన వృత్తి రిత్యా ప్లంబర్ పని చేసే అమోజు శివ (34) తండ్రి పాదం మండలంలోని దాసరిగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన సైదులు ఇంటికి వెళ్ళి లోపలినుండి తలుపులు వేసుకుని చీరతో స్లాబ్ హుక్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు.మృతుని భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.శివ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఆగిన లారీని ఢీకొట్టిన బైక్..వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త

ఒకరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణసంకటంగా మారిన సంఘటన శుక్రవారం నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా కోర్టులో సబ్‌ఆర్డినేట్‌గా పని చేస్తున్న నార్కట్‌పల్లికి చెందిన చిక్కుళ్ళ రమేశ్(36) తన విధులను ముగించుకుని బైక్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపిన లారీ నెం.టిఎస్05యుఎఫ్9963 ను వెనుక నుండి ఢీకొట్టిగా అక్కడికక్కడే మృతి చెందాడు.రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆపిన లారీపై తగిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

## రమేష్ మృతి పట్ల సంతాపం తెలిపిన మాజి జడ్‌పిటిసి

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన చిక్కుల రమేశ్ అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త



ద్విచక్రవాహనం అదుపుతప్పి క్రింద పడి ప్రమాదానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని చెర్వుగట్టు ఆర్చి వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నెపర్తి గ్రామానికి చెందిన జక్కలి రాములు (43) గత కొంత కాలంగా యల్లారెడ్డిగూడెం గ్రామంలో మెకానిక్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు.సోమవారం తన వ్యవసాయ బావి వద్దకు తన బైక్‌పై వెళ్ళి వచ్చే సమయంలో నల్లగొండ రోడ్డు చెర్వుగట్టు ఆర్చివద్ద అదుపు తప్పి క్రింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు, వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

## యువనాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఇల్లెందు లింగస్వామి(కిట్టు) జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఆయన గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డితో కలిసి పాల్గొని కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అంబర్‌పేట కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ , లింగస్వామి,చిక్కుల శివ, శ్రీను, రేగట్టె సతీష్, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, అంతటి స్వామి, జక్కలి పరమేష్, సూర అశోక్, పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వేమన జయంతి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త

విద్యార్థులు వేమన వంటి సామాజిక కవుల ఆదర్శాలను తెలుసుకుని వాటికి తగినట్లుగా తమ జీవితాలను మలుచుకోవాలని పి వి ఆర్ చేతన హైస్కూల్ కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం వేమన జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా జయంతి ఉత్సవాలను ఏర్పాటు చేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులు వేమన చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.కార్యక్రమంలో వేమన వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకోగా వేమన పద్యాలను నిరాఘాటంగా పఠించారు.వేమన పద్యాలను ఘంటాపదంగా పఠించిన విద్యార్థులను అభినందించి వారికి బహుమతులను అందించారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పుచ్చకాయల సునీత, పానుగంటి రాఘవేంద్ర, మనోహర, శ్రీనివాస్, సురేష్, వెంకట్, జాస్మిన్, లక్ష్మి, మంజుల, వనజ, శోభన, శిరీష, నాగలక్ష్మి,శోభ, రేవతి, హిమబిందు, కళ్యాణి, మంజుల, చైతన్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు 1104 యూనియన్‌తోనే సాధ్యం

**– 1104 యూనియన్ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు**

*మునుగోడు జనవరి 19 ప్రభాతవార్త*



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 యూనియన్‌తోనే విదు ్యత్ కార్మికుల సమస ్యలు పరిష్కారం సాధ ్యమవుతుందని రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలపరిధిలోని గూడాపూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణిస్తే తమ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. అలాగే 2004 బ్యాచ్ ఉద్యోగస్తులకు పింఛన్‌అమలు చేయా లని కోరారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, జిల్లా అధ్యక్షులు జయపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, పురం రాంబాబు, శ్రీనివాస రావు, బాలు, అయ్యుబ్, షరీఫ్, అద్దంకి వెంకన్న, వంగూరి వెంకన్న, నరసింహ, సజ్జు తదితరులున్నారు.

# నిజాలు నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక సంచలనం


*మునుగోడు జనవరి 19 ప్రభాతవార్త*



ప్రభుత్వానికి, అధికారులకు మద్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయంగా నిజాలను నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక సంచలనంగా నిలుస్తుందని మండల తహసిల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎం.నరేందర్ అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలకోసం పాటుపడుతూ అధికారులతోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు పత్రికా విలేకరులు అహర్నిశలు శ్రమిస్తారన్నారు. ప్రజల పక్షాన తన కలంతో న్యాయపోరాటం చేస్తున్న ప త్రిక రిపోర్టర్‌ను అభినందించారు. ఈ కార్య క్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ ఎన్.నరేష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసాచారి, వార్త రిపోర్టర్ జీడిమడ్ల బాబు తదితరులు ఉన్నారు.

# బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి సన్మానం

*చండూరు,19జనవరి,ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని శుక్రవారం నల్లగొండలోని ఆయన నివాసంలో బిజెవైఎం రాష్ట్ర ప్లానింగ్ కమిటి కన్వీనర్ పిన్నింటి నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చండూరు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్, శాంతి స్వరూప్,తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

*త్రిపురారం,19జనవరి,ప్రభాతవార్త:*

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ పెట్రోలింగ్‌లో భాగంగా మండలంలోని రాగడప బ్రిడ్జి మీదుగా దామరచర్ల మండలం తిమ్మానుండి, అదేవిదంగా కోమటి గూడెంవద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాతోపాటు అక్రమ మదనయం, నిషేధిత పొగాకు ఉత్పత్తులే, మత్తు పదార్థాలతో పాటు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామాని హెచ్చరించారు. అదేవిదంగా మైనర్లకు వాహనాలు ఇచ్చినా యజమానిదే బాధ్యత అని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, నంబర్ ప్లేట్‌లేని వాహనాల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మండలంలో జరుగుతున్న పలు దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరమన్నారు. రాత్రిపూట పెట్రోలింగ్‌ను పెంచడంతోపాటు నిఘాను పటిష్ట పరిచినట్లు తెలిపారు. గ్రామాలలో అపరిచిత,అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*ఆత్మకూర్,19జనవరి,ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక మండలంలోని పాత సూర్యాపేట నెమ్మికల్, ఆత్మకూర్ గ్రామ పంచాయతీలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పాత సూర్యానేట, నెమ్మికల్ గ్రామాలలో జిమ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆత్మకూర్ గ్రామంలో మెట్ల బావిని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిదంగా పాత సూర్యాపేట , ఆత్మకూర్ (ఎస్) గ్రామాలలో గ్రీన్‌డేలో భాగంగా మొక్కలకు నీరు పోసి ప్రతి వారం అన్ని మొక్కలకు వాటరింగ్ జరగాలని ఆదేశించారు.నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట ఎంపిడివో మల్సూర్, ఎంపివో సంజీవ, పంచాయతీ రాజ్ ఏఈ బాబురావు, ఏపివో ఈశ్వర్, సర్పంచ్ అలివేలు, సతీష్, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, హరికృష్ణ, సుధాకర్,మండల నాయకులు మర్ల చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి కమిటి ఎన్నిక

*చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త*



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీలను ఎన్నిక చేశారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షునిగా అమరారపు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుబోతుల సురేష్, అధికార ప్రతినిధిగా కణితి ప్రశాంత్, ప్రధాన కార్యదరి ్శగా బండారు కొండలు, ఉపాధ్యక్షులు చింతిరాల రామారావులను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ మండల అధ్యక్షునిగా రుద్రపంగు రమేష్, అధికార ప్రతినిధిగా చిలక యేసు, ప్రధాన కార్యదర్శిగా పెద్దపంగు శ్రీను, ఉపాధ్యక్షులుగా నన్నెపంగు శేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార ్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇంఛార్జ్‌తూగంటి అంజయ్య, హుజూర్‌నగర్ నియోజవర్గ ఇంఛార్ జ ఆంజనేయులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు చింతిరాల బాలచంద్రుడు, బచ్చలకూరి ప్రసాద్, కొమ్ము రామయ్య, దోసపాటి ప్రభాకర్, చింతిరాల ప్రేమ్‌కుమార్, దేవపంగు ఆరోన్, చిలక నాగేశ్వరరావు, దాసరి దావీదు, మాదాసు గోపి, బండారు వీరబాబు, చింతిరాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు అసెంబ్లీలో ఒకటి ఉండాలి

*చిలుకూరు జనవరి 19 ప్రభాతవార్త*

ప్రశ్ని ంచే గొంతు అసెంబ్లీలో ఎర్రజెండా ఒకటి ఉండాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన డిఎన్. 25వ వర్ధంతి సభకుహాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాటంలో ఆయన చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కమ్యూనిస్ట్‌పార్టీలు దేశానికి, రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. సిపిఐ, కాంగ్రెస్ కలయికతో రాబోయే అన్నిఎన్నికలలో కలిసి బిఆర్‌ఎస్ పార్టీని ఓటమిపాలు చేస్తాయని ధీమావ్యక్తం చేశారు. నాడు నిజాం నవాబు ప్రభుత్వానికి ప్రజలకోసం సాగిన పోరాటంలో ముందుండి ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అన్నారు. వైద్యులు జాస్తి సుబ్బారావుఅధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ కేంద్ర కమిటిసభ్యులు పలా ్లవెంకటరెడ్డి, నాయకులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, దొడ్డా నారాయణరావు, బెజవాడ వెంకటేశ్వర్లు, చేపూరి కొండల్, ఎస్‌కె.సాయిబెల్లి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అవగాహన కార్యక్రమం

*మోతే,19జనవరి,ప్రభాతవార్త:*



వ్యవసాయ ,ఉధ్యానవన శాఖ సేవా స్ఫూర్తి ఆధ్వర్యంలో మండల పరిధిలోని నామవరం రైతు వేదికలో శుక్రవారం రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు , ఆవశ్యకత,అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు చేయడం వల్ల పొందే ప్రయోజనాలను తెలియజేశారు. సంఘంలో రైతులు వాటా ధనం చెల్లించి సభ్యులుగా చేరడంవల్ల రైతుల సంఘటిత శక్తి పెరుగు తుందని, వ్యవసాయానికి కావాల్సి న ఉపకరణలు, విత్తనాలు, ఎరువులు, సస్య రక్షణ మందులు, యంత్రపరికరాలు ఉమ్మడిగా తెప్పించుకోవడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అదేవిదంగా నూతన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై ఉమ్మడిగా శిక్షణలను తీసుకోవచ్చని,ఉత్పత్తి సమయంలో సలహాలు ఇచ్చిపుచ్చుకోవడం వల్ల అధిక ఉత్పత్తి, పండించిన పంటలను సేకరించి క్లీనింగ్, గ్రేడింగ్ ,ఉమ్మడి విక్రయం జరపడంతో అధిక ధరను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ,కీసర విజయపాల్‌రెడ్డి ,రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

*చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త*




ప్రతి మూడునెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, ఉపాధి హామీ, హారితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, ప్రభుత ్వం అందిస్తున ్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచుల ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. మండలస్థాయి 15 విభాగాలకు సంబంధించిన అధికారులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగిందని ఎంపిడివో జగదీష్‌కుమార్ తెలిపారు. మిషన్ భగీరధ, ఎలక్ట్రిసిటీ విభాగాలపైసభ్యులు వారి సందేహాలను అడగడం జరిగిందన్నారు. ఎంపిపి మాట్లాడుతూ వేసవికాలం వచ్చేసింది అన్ని గ్రామాలలో భూగర్భజలాలు తగ్గ ్గనీటి ఎద్దడి పెరిగిం దని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, ఎంపిడివో జగదీష్‌కుమార్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిసిలు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్డుకు కొత్తపల్లి గ్రామస్థుల శ్రమదానం

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజినగర్ వరకు గుంతలు పడిన బీటీ రోడ్డుకు శుక్రవారం గ్రామస్తులు శ్రమదానం చేశారు. దారిపొడువున గుంతలు పడిన రోడ్డుకు మట్టిపోసి శ్రమదానం నిర్వహించారు. టీడీపీ హాయంలో వేసిన బీటీ రోడ్డుకు ఇంతవరకు మోక్షం కలుగక దారిపొడువున గుంతలు పడి అధ్వాన్నంగా మారి రహదారి వెంబడి నడువలేని పరిస్థితి నెలకొనివుండగా, విధిలేని పరిస్థితిలో శ్రమదానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజినగర్ సరిహద్దు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని పెద్ద ఎత్తున ధర్నాలు-రాస్తారోకోలు, భిక్షాటన చేసి రోడ్డుపై వరినాట్లు వేసిన గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మాజీ మంత్రి కెటిఆర్ ఎన్నికల ముందు ఆగ మేఘాల మీద డబుల్ రోడ్డు మంజూరాయిందని శిలాఫలకం వేసిన నేటి వరకు పనులు జాడ కనిపించడంలేదని మండిపడ్డారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో గుర్తుకు రాని



డబుల్ రోడ్డు ఎన్నికల ముందు గుర్తుకు వచ్చి గాలి మాటలతో కాలయాపన చేశారే తప్ప ఈ ప్రాంతానికి ఒరుగబెట్టింది ఏమిలేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హాయంలో అప్పటి మంత్రి సుద్దాల దేవయ్య వేసిన రోడ్డు తప్ప మళ్లీ రోడ్డు వేయలేదన్నారు. దారిపొడువున గుంతలు పడి దారి వెంబడి బస్సులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి పోవాలన్నా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఉమ్మడి జిల్లా ఇంచార్జీ గౌటు గణేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శగౌడ్, అరకటి మల్లేశం, రాజగౌడ్, శంకర్, మహేందర్‌రెడ్డి, రాజేష్, సంజీవ్, రాజనర్సు లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి నిలుపుదలపై వార్డు ప్రజలు కమీషనర్‌కు ఫిర్యాదు

చండూరు,19జనవరి,ప్రభాతవార్త:



గడిచిన ఐదు నెలల నుండి స్థానిక హైద్రాబాద్ రోడ్డులో ఉన్న పైపు లైన్ రోడ్డు మరమ్మత్తుల కారణంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడం జరిగింది. ఈ విషయం మున్సిపల్ సిబ్బంది,మరోవైపు రోడ్ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో గడిచిన ఐదు నెలలుగా స్థానిక చండూరు మున్సిపల్‌లోగల 10వ వార్డులో సాగర్ జలాలు రాక ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని సార్లు మౌఖికంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆ వార్డు ప్రజలు శుక్రవారం లిఖిత పూర్వకంగా చండూరు మున్సిపల్ కమీషనర్ వెంకటమణి కరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, శిరంశెట్టి శ్రీధర్‌బాబు, రమాగిరి సర్వేశ, సంకోజు సోంబ్రహ్మం, సంకోజు భాస్కర్, తాడిశెట్టి భిక్షమయ్య, సంకోజు భిక్షమయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రైస్‌మిల్లర్స్ ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను గంభీరావుపేట మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మండల రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో రైస్‌మిల్ యజమానులు ఉప్పల కృష్ణమూర్తి, శివకుమార్, శనిగరపు బాలరాజు, రేణికింది శ్రీధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షులకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మూడవ సారి రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికయిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను గంభీరావుపేట మండల బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కుశిగుంపుల రవిగౌడ్, శనిగరం సర్వోత్తమ్, ఎర్ర భాస్కర్‌లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి చిత్ర లేఖనం పోటీలు

వేములవాడ, ప్రభాతవార్త:
పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ క్లబ్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో చిత్ర లేఖనం పోటీలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, అవగాహనపై ఈ పోటీలను వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మర్రిపల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలను వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పరిశీలించారు.

## సురక్ష బీమా యోజనతో ఆర్థిక భద్రత చేకూరుతుంది

గోదావరిఖని, ప్రభాతవార్త:
ప్రధాన మంత్రి జీవన జ్యోతి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాల ద్వారా కుటుంబాలకు ఎంతో ఆర్థిక భద్రత చేకూరుతుందని గోదావరిఖని లక్ష్మీనగర్ కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సుద్దాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఖాతాదారుడైన భోగరాజు అనే ఖాతాదారుడు గుండెపోటుతో మరణించాడు. ఆయన కెడిసిసి బ్యాంక్ గోదావరిఖని వారు పిఎం జెజెబివైలో ఇన్సూరెన్స్ చేయించాడు. అకాల మృతి చెందడంతో నామిని అయిన నాగమణికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు ప్రధాన మంత్రి జీవన జ్యోతి సురక్ష బీమాలు చేయించుకుంటే జరగరాని వ్యవస్థ జరుగుతే ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కీర్తన, ఎస్ఐ శ్రీనివాస్, శివ రమాదేవి, రవళి తదితరులున్నారు.

## కిష్టంపేట గ్రామంలో అయోధ్య అక్షింతల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త:
చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అయోధ్య సీతారామస్వామి అక్షతలను గ్రామ సర్పంచ్ అంబిరి కల్పన నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో ఆలయ ప్రారంభోత్సవం జరుగుతండగా, ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వచ్చిన స్వామి వారి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒగిలే శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బాణాల గంగారేడ్డి, కొమ్ము రమేష్, యువకులు గణేష్, పవన్, ప్రసాద్, నాగిరెడ్డి, గోపాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆర్‌పీఎఫ్ కవాతు

పాలకుర్తి, జనవరి 19 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుంచి ప్రధాన రహదారులపై రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని మండలకేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించినట్లు స్థానిక సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు. ఈసందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆఫీసర్లకు సీఐ విశ్వేశ్వర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు పిఆర్టీయు టిఎస్ డైరీ అందజేసిన సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 2024 సంవత్సరపు పిఆర్టీయుటిఎస్ ఉపాధ్యాయ సంఘం డైరీని అందజేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు.

## 22న సెలవు ప్రకటించాలి : తపస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఈనెల 22 సోమవారం రోజున అయోధ్యలో శ్రీరామ మందిర ప్రతిష్టాపనోత్సవం సందర్భంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా ఆరోజు పండుగ వాతావరణం ఉంటుంది.కావున సెలవు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు,జిల్లా ఆర్థిక కార్యదర్శి గడ్డం మైపాల్‌రెడ్డి,మండల నాయకులు రఘునందన్, రజనీకాంత్, శ్రీనివాస్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో శుక్ర వారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో మన్యుసూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం, హోమం, హారతి,మంత్రపుష్పం,తదితర కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు,స్థానికులు శ్రీ యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు నమోదు కానీ వారు నమోదు చేసుకోవాలి

## తహశీల్దార్ బి. యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు అలాగే ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు కానీ వారి కోసం జనవరి 20, 21వ తేదిలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బి. యాకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లడుతూ.... మండలంలోని వివిధ గ్రామాల్లో 19 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అలాగే 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం నెంబర్ 6 ద్వారా, సవరణల కోసం ఫారం నెంబర్ 8 ద్వారా, తొలగింపు కోసం ఫారం 7 ద్వారా దరఖాస్తులను నింపి సంబంధిత బిఎల్ఓలకు అందజేయాలని, ఓటర్లు ఒకే చోట తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950(43 ఆఫ్ 1950)లోని సెక్షన్ 31 ప్రకారం ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే 1 సంవత్సరం జైలు శిక్ష లేదా



జరిమానా లేదా రెండు విధించబడతాయని, ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటర్ గా నమోదు అయినట్లయితే మీరు నివసించని చిరునామా నుండి మీ ఓటును తొలగించడానికి ఫారం - 7 ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మీరు ప్రస్తుత నివసిస్తున్న చిరునామాలో ఓటర్ జాబితాలో ఉండేలా చూసుకోవాలని వారన్నారు.

# ఏఈ పై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఏఈ రాజమల్లు విధులు నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగించి, దౌర్జన్యం చేశాడని ఏఈ రాజమల్లు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందుర్తి గ్రామానికి చెందిన కంకణాల పవన్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

# చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

## విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో త్రిమూర్తుల పాత్ర

## ప్రదానం-కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు నూతి వేణుగోపాల్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వందే విశ్వమాతరం కార్యక్ర మంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన అమ్మా, నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థుల అభినందన కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానో పాద్యా యులు నూతి వేణుగోపాల్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దైవ స్వరూపులు,త్రిమూర్తులైన అమ్మా నాన్న గురువులు పాత్ర నిర్వచనీయమైనదని అన్నారు. విద్యార్తులు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులకు నమస్క రించడం, గురువుల పట్ల సంస్కా రము కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభి నందించారు. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18 తేదీనా పది లక్షల మంది విద్యా ర్థులతో సామూహికంగా అమ్మా నాన్న గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వ హించిన తానా అద్యక్షులు శృంగ వరపు నిరంజన్, వందే విశ్వ మాతరం చైర్మన్ తాళ్లూరి జయశేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాస్, గ్రూప్ సభ్యులకు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాద్యాయులు పోలం పల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గార్ల, జనవరి19 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రంధాలయంలో టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి ఆద్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఐక్య ఉపాద్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొని సంఘం నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఉపాద్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యరంగంపై చేస్తున్న కృషికి సహకరిస్తు ప్రభుత్వ విద్య బలోపేతానికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల కాంగ్రేస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, నాయకులు వై.ఎల్లయ్యా, టి.తులసిదాసు, షరీఫ్, జి.వెంకట్‌రాం, అబ్దుల్‌ఖదీర్, విజయ, పార్వతి, బాయమ్మ, సుశీల, తదితరులున్నారు.



# చిన్నారి వైద్యఖర్చులకు ఆర్ధిక సాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :

మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన తగరంపూడి వెంకటరమణ కుమారుడు అవనిస్తేజ్ ఆనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండడంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం నాసిరెడ్డి వినయకుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు నిర్వాహాకులు, శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సుంకిరెడ్డి వీరారెడ్డి, షోరూం సిబ్బంది గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :

మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి భవన్ నిర్మాణానికి రూపకలప్పన చేయడం జరిగిందని, త్వరలోనే విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, సిరపు గణేష్‌నెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్, బంకు శ్రీనివాసరెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవిభజన హామీల అమలుకై టీజేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రసదస్సు

అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.

రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రసదస్సు ను జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రసదస్సు పోస్టర్‌ను శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం వలన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజేపేట రైల్యే కోచ్ ఫ్యాక్టరీ కృష్ణా జలాల్లో వాటా తేల్చలేదని ఉద్యోగుల విభజన జరగలేదని వాటిపై పోరాడేందుకు టీజేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రసదస్సు కు మేధావులు విద్యావంతులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.



# టీడీఎస్‌పై అవగాహన సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సి ంగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో కలెక్ట రేట్‌లో ని ఆడిటోరియం లో ఇ-టీడీఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఆదాయపన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇన్కమ్‌టాక్స్ జాయింట్ కమిషనర్ టి.మహేంద్ర అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదాయపన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయపన్నుశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి మాధవి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్స్ సమయానికి ఫైల్‌చేయాలని సూచించారు. లేదంటే రూ.200 ఫెనాల్టీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ పి.నరసింహారెడ్డి, ఏటీవో రాజేంద్రకుమార్, ఇన్కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ గీత, ఎస్టీవో కె.శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని అన్నిశాఖల డీడీవోలతోపాటు ట్రెజరరీ, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# 21న 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్ ప్రారంభం

జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్‌ను ఈనెల 21న (ఆదివారం) ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు నర్సింహారాజు కేశిపెద్ది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ యుటీలైజేషన్ అనేది దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో అన్నింటికన్నా తీవ్రమైనదని, మన విద్యార్థులు, యువకులు వర్కింగ్ ప్రొఫెషనల్స్‌లో ఉన్న ప్రతిభాపాటవాలు పూర్తిస్థాయిలో వినియోగపడటం లేదనే తీవ్ర సమస్యకు పరిష్కారంగా 5ఇ స్థాపించబడిందన్నారు. ప్రపంచస్థాయిలో ఉన్న ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ఎంట్రర్ ప్రెన్యూర్ అవకాశాలపై అవగాహన లేకపోవడం, సరైనసమయంలో గైడెన్స్ అందకపోవడం డిగ్రీ, ఇంజనీర్ ఫైనల్ ఇయర్ వరకు ప్రొఫైలింగ్ స్టార్ట్ చేయకపోవడం అనేవి ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. మన జనగామ ప్రాంత విద్యార్థులు, యువకులకు ఈ ఛాలెంజెస్‌ను తగ్గించడానికి సాఫ్ట్వేర్ అండ్ లీడర్‌షిప్ రంగంలో 28ఏండ్ల అనుభవం కలిగిన ఖిలాషాపురం గ్రామానికిచెందిన తాను జనగామలో టెక్నాలజీ అండ్ స్కిల్‌సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సెంటర్‌సేవలను వినియోగించుకొని మీరు, మీ పిల్లలు మరింత నైపుణ్యతను సాధించి గ్లోబల్ ఛాంపియన్స్‌గా ఎదగాలని కోరారు.

# నెలలు గడుస్తున్న నత్తనడకన డ్రైనేజీ నిర్మాణ పనులు

– సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు

– స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమంలో కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని 8వ వార్డు కౌన్సెలర్, సేవా రత్న అవార్డు గ్రహీత బొంకూరి భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డు పరిధిలో కౌన్సెలర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం రోజున స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం మనందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగానే శుక్రవారం 8వ వార్డు పరిధిలోని విద్యా నగర్ 3వ వీధిలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించి, కచ్చా కాలువను ఏర్పాటు చేసి, మురుగు నీరు నిల్వ లేకుండా చేసి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి క్లోరినేషన్ పనులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కౌన్సెలర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మేము గెలిచిన నాటి నుంచి నేటి వరకు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలే కాకుండా ప్రతి శుక్రవారం రోజు వార్డు పరిధిలోని ఒక్కో ఏరియాను ఎంచుకొని స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించి క్లోరినేషన్ పనులను నిర్వహించడమే కాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని ప్రజలకు చేరవయ్యే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతంది. కానీ వార్డు అభివృద్ధి పనుల కొరకు రావాల్సిన నిధులు తీర్మాణం చేయించుకోవడం ఒక ఎత్తైతే ఆ పనులను పూర ఇత చేయించడం ఒకక ఎత్తు అవుతుంది. ఎన్నిసారుల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని పోయిన కూడా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారుల మధ్యన అవగాహన లోపం ఉన్నందున ఆ పనులు పూర్తి కావడం లేదు. పై సమస్యలను తొలగించాలని ఎన్నో సార్లు కమిషనర్, చైర్ పర్సన్ దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి ఫలితం లేకపోవడం వల్లనే 3వ వీధిలో డ్రైనేపజీ పనులు కార్యరూపం దాల్చ లేదు. ఇంకా మదీనా మజీద్ ఏరియాలో డ్రైనేజీ పనులు కూడా కార్యరూపం దాల్చలేదు. ఇంకా కరెంట్ స్తంబాల ఏర్పాటు, మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుంటి సాకులతో కాలయాపన చేయకుండా వార్డు కొరకు మంజూరు అయిన పనులను పూర్తి చేయించి, వార్డు ప్రజలు స్వచ్ఛమైన వాతావరణంలో జీవించే విధంగా చూడాలని బొంకూరి భాగ్యలక్ష్మి కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్, అల్కా జావాన్, కనుకుంట్ల కర్ణాకర్, సిబ్బంది ఆసంపల్లి ఎల్లమ్మ, దేవెట్ల రాజులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాజనర్సయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజనర్సయ్య నియమితులయ్యారు. తన నియమకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు, నియోజక వర్గ ఇన్‌ఛార్జిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొట్టె రాజు, మొలుమూరి చంద్రశేకర్, తోట వెంకటేష్ తదితరులున్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన వేములవాడ బిజెపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షునిగా మూడవసారి నియమితులైన ప్రతాప రామకృష్ణను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్‌తో కలిసి బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు అన్నారం శ్రీనివాస్, గడ్డ మీది శ్రీనివాస్, రాపల్లి శ్రీధర్, సగ్గు రాహుల్, అన్ని మండలాల కార్యకర్తలు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ నిధులు 20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం రాత్రి జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పల్లె సీమలే పట్టుకొమ్మలన్నారు. గ్రామాలను అభివృద్ధి బాటలో నిలపాలని మాజీ ప్రధాన రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి గల్లీ వరకు అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. తాను కూడా 1995లో జడ్పిటిసిగా పని చేశానని, అప్పుడు కరువు కాటకాలతో 9 సంవత్సరాలు అనావృష్టి సంభవించిందని అన్నారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో బోర్లు వేసి మంచినీటి ట్యాంకులను నిర్మించామని గుర్తు చేశారు. ఎన్నికలు ముగిసిన అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌ను సర్పంచ్ దుమ్ము అంజయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ దుమ్మ అంజయ్య, ఎంపిటిసి వనజ, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపీవో ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో అన్ని విభాగాలలో పని చేస్తున్న 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీ పరిధిలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సెక్షన్ కార్యదర్శి జినరాములు అధ్యక్షతన జనరల్ బాడీ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని, ఎన్నికల ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం మెరుగైన వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జి.రాము, ఎస్.వెంకటేష్, దేశాయి నాయక్, రాంబాయి, డి.పద్మ, ఎల్లమ్మ, లలిత, రామగిరి రాజనర్సు, రాజేశ్వరీ, శ్రీను, శేఖర్, ఎం.రవి తదితరులున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన అంజయ్య గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బాధితుడు వేములవాడ రూరల్ పోలీసులను ఆశ్రయించగా, ఫోన్ వివరాలను సేకరించి, సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, బాధితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి తిరిగి శుక్రవారం వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఇఐఆర్ పోర్టల్‌లో పోగొట్టుకున్న ఫోన్ యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి, పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కొల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులకు ఈ సందర్భంగా బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

– ఎస్ఐ వెంకటేశ్వర్లు



చందుర్తి, ప్రభాతవార్త. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో పయనించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని చందుర్తి ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే సన్మార్గంలో ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## 108ని ఆకస్మిక తనిఖీలు

బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త



బీబీనగర్‌లోని 108 వాహనాన్ని శుక్రవారం రాష్ట్ర అడిటర్ షేక్ ఫయాజ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనం లో మెడికల్ కిట్లు, మెడిసిన్, పరికరాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శివరాం, ఈఎంటీలు రవికుమార్, యాదగిరి, పైలెట్‌లు రాజేందర్, నాగరాజు తదితరులున్నారు.

## పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త



వారంతా చిన్ననాటి స్నేమితులు ఒకే చోట చదువుకునా్రను. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 40 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప ఉపకోలేని మధుర అనుభవం. బీబీనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1981-82 10వ తరగతి పూర్వ విద్యార్ధుల సమ్మేళనం శుక్రవారం రాగాల రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సమ్మేళనం నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యరమకంలో మంత్రి సత్యనారాయణ, కొలను దేవేందర్‌రెడ్డి, జ్యోతి, సురేందర్‌రెడ్డి, కొండోజు ఆంజనేయులు, బాలయ్య, సత్తిరెడ్డి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, బాలయ్య, వీరస్వామి, పుష్ప, రమాదేవి, అశోక్, చక్రపాణి, వేణు, ఎల్లజి, ముత్యాలు, అంజయ్య, భూపాల్‌రెడ్డి, గోపాల్, పెంచికల్ శ్రీనివాస్, వెంకటేశం, సంజీవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, భిక్షపతి, చంగల్ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, రామిరెడ్డి తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన పద్మశాలి యువజన సంఘం నాయకుడు గుగ్గిళ్ల నరేష్ మృతి పట్ల పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దోర్నాల గజేందర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి తనవంతు సమాయంగా సమకూర్చిన రూ.5 వేల నగదును పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వనం రాఘవేందర్‌ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ, మాజీ సర్పంచు మాచర్ల కృష్ణలతో కలిసి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డికొండ పెద్ద సైదులు, ఏలె మురళి, పొట్టబత్తిని చందు, జిల్లా రాము, పోశెం నరేందర్, పెనుగొండ సతీష్, భాను తదితరులున్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌కు ఘన సత్కారం

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 19 ప్రభాతవార్త




యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నూతన అధ్యక్షునిగా నియమితులైన పాశం భాస్కర్‌ను బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజుగౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. నల్లగొండలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దిండు భాస్కర్, మునగాల రాజశేఖర్‌రెడ్డి, పబ్బు వంశీ, చింతకింది కిషోర్‌గౌడ్ తదితరులున్నారు.

## భూగర్భ జలాల వృద్ధికి చిన్ననీటి వనరులే కీలకం


సంస్థాన్‌నారాయణపురం, జనవరి 19 ప్రభాతవార్త



భూగర్భ జలాలను వృద్ధికి చిన్న నీటి వనరులే కీలకమని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిల్లాపురం పిటి పరిధిలో గల పొర్లగడ్డతండా, బుగ్గ చెరువుకు రూ.6 లక్షలతో చేపట్టిన మరమ్మత్తు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షఉ నీటిని నిల్వ చేసుకునేందుకు ఈ కుంటలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఊబి డిఈ గీత మాధురి, సర్పంచు, మండల కాంగ్రెస్ నాయకులు ఏపూరి సతీష్, జగ్రాం నాయక్, పాండు నాయక్, రాజు, శంకర్, రైతులు తదితరులున్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌కు ఘన సన్మానము

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియమితులై తొలి సారిగా నల్లగొండకు వెళ్తున్న పాశం భాస్కర్‌కు చౌటుప్పల్‌లో బిజెపి నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామనగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్యగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కైరంకొండ అశోక్, గోశిక పురుషోత్తం, ఎల్లంకి పాండు, బడుగు కృష్ణ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు శ్రీశైలం, దాసోజు వెంకటాచారి, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, నరహరి, శివ ప్రసాద్, ఎర్రగోని మల్లేశం, బాతరాజు గణేష్, లింగస్వామి, జనార్ధన్, పర్నె రవీందర్‌రెడ్డి, ఎర్ర కిష్టయ్య తదితరులున్నారు.

## నేడు బీబీనగర్ ఎయిమ్స్‌కు కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్ రాక

బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త

కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ ఈ నెల 20వ తేదీన బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరౌతారని, అనంతరం సాయంత్రం 5.30 గంటలకు యాదగిరి గుట్ట అతిధి గృహం చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఇక్కడి నుంచి జనగాం జిల్లా పెంబర్తికి బయలుదేరి వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా పితాశ్రీ ప్రజాపత బ్రహ్మాబాబా 55వ పుణ్యస్మ్మాతి

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని బ్రహ్మకుమారీస్ కార్యాలయంలో పితా శ్రీ ప్రజాపత బ్రహ్మ బాబా 55వ పుణ్య స్మ్మాతీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి స్మ్మాతి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మబాబా జీవిత చరిత్ర పుస్తకం, శివ పరమాత్మ చిత్ర పటంను ఈశ్వరీయ కానుక అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ విద్యార్థులు సూర్యనారాయణ, రామదాసు, సత్యనారాయణ, సుర్వి నర్సింహాగౌడ్, ఉబ్బు వెంటకయ్య, సంతోష్, కవిత, వరలక్ష్మీ, ముత్యాలు, సుబ్బారావు, బ్రహ్మకుమారీస్ స్వర్ణలత తదితరులున్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడిగేదెలు మృతి

మఠంపల్లి జనవరి 19 ప్రభాతవార్త



విద్యుత్‌ఘాతంతో పాడిగేదెలు మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధితుడు కీసరి నాగయ్య తెలిపిన వివ రాల ప్రకారం రోజు మాదిరిగానే పాడిగేదెలు వ్యవసాయ పొలాలకు మేతకు వెళ్లాయని, మండలకేంద్రంలోని 132 కెవి.సబ్‌స్టేషన్ పక్కన వ్యవసాయపొలంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండటంతో పాడి గేదెలకు విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్‌ఘాతంతో అక ్కడికక ్కడే మృతి చెందాయని పక్క పొలాలువారు గమనించి బాదితునికి తెలపడంతో అప్పటికే మృతి చెందాయని నిరుపేద కుటుంబంకావడంతో ప్రభుత ్వం ఆదుకోవాలని కోరారు.

## వ్యాపారులు వినియోగదారులను మోసం చేయవద్దు

చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త

వ్యాపారులు, కాటా తూకాలతో వినియోగదారులను మోసం చేయవద్దని జిల్లా తూనికల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుకాణాలను, దొండపాడు గ్రామంలోని పలు దుకాణాలను తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటాలో తేడాలు జరుగుతున్నాయనే సమాచారం వస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వస్తువులు కొనుగోలు చేసే విషయంలో వినియోగదారులు కాటాలలో తూకాలను సరిచూసుకోవాలని అన్నారు. తూనికలు, కొలతలలో వ్యాపారులు వినియోగ దారులను మోసం చేయవద్దని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. కాటాలను రెన్యువల్ చేసుకోవాలని లేని ఎడల అలాంటి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమఅర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు



రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**కోదాడ రూరల్, జనవరి 19 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ ప్రకాష్, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు నెమలిపురి గురుకుల కళాశాలలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లలపై సోషల మీడియా ప్రభావం, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశం, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, సిబ్బంది సురేష్, నరేష్, ఉపాధ్యాయులు, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అత్యాశకుపోతే బ్యాంక్‌లో సొమ్ము ఖాళీ.. డిఎస్‌పీలు శ్రీనివాస్, ప్రకాశ్



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**

అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట సైబర్ క్రైమ్ డీఎస్‌పి శ్రీనివాస్, కోదాడ డీఎస్‌పి ప్రకాశ్ యాదవ్‌లు అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శినీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన కొంతకాలం నుంచి సైబర్ నేరాలు పెరిగిపోయాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన లేకపోవడంతో సైబర్ మోసాలకులోనై బ్యాంక్ ఖాతాలో నగదును కోల్పోతున్న కేసులు పెరిగాయన్నారు. సెల్‌ఫోన్ వాడకం పెరిగిన తర్వాత సైబర్ నేరాలు కూడా పెరిగాయన్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తున్న గ్రామీణ ప్రజలు తెలియక సైబర్ నేరగాళ్లకు చిక్కి నష్టపోతున్నారన్నారు. అలాగే ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ఖాతాలు కలిగిన అనేక మంది సైతం సైబర్ బాధితులుగా నిత్యం మారుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌ను కేవలం కమ్యూనికేషన్‌కోసం మాత్రమే ఉపయోగించాలని ఫోన్లలో బ్యాంకు ఖాతా, ఆధార్ ఇతర వివరాలను ఉంచుకోవడం, షేర్ చేయడం, అపరిచిత వ్యక్తులకు ఓటిపిలు చెప్పడంవలన దోపిడి బారిన పడతారని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరైనా ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి సమస్యను తెలియజేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంత ప్రజలను, తల్లి దండ్రులను ఈ విషయంలో చైతన్యపరిచి అవగాహన కల్పించే బాధ్యత తీసుకొని సైబర్ నేరాలకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐలు మల్లేష్, ముత్తయ్య, ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి, ఏఎస్ఐ బలరాంరెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్‌లైన్ సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ సంపత్ గౌడ్

**నాగార్జునసాగర్, జనవరి 19, ప్రభాతవార్త:**



అన్‌లైన్ సైబర్ నేరస్తులు పొంచి ఉన్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొబైల్‌లో వచ్చే ఓటిపిలను ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దని విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రెస్‌నోట్ మాట్లాడుతూ నందికొండ ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఓటిపి విషయంలో ముఖ్యంగా మీకుటుంబ సభ్యులైన సీనియర్ సిటిజన్స్‌కి తప్పక చెప్పాలని అన్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవాన్ని అసరగా తీసుకొని కొంతమంది సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అనగా లైవ్ వీడియోలు, ఫోటోలు,ఉచిత అక్షింతలు , విరాళాలు, ఉచిత మూల విగ్రహ దర్శనము, రైల్ టికెట్లు పేరుతో అనేక రకాలుగా ప్రలోభపెట్టి అన్‌లైన్ లింకులు (బ్లూ కలర్‌లో కనబడతాయి) పంపుతారని దయచేసి ఎవరూ అటువంటి లింకులు లేదా మొబైల్‌యాప్‌లో క్లిక్ చేయవద్దని కోరారు.మీ యొక్క మొబైల్‌లో గల అన్‌లైన్‌ఫోన్ పే,గూగుల్ పే, ఇంటర్నెట్‌బ్యాంకింగ్ వంటి వ్యక్తిగత డాటా దొంగలించి మీ అకౌంట్ల డబ్బులు మీకు తెలియకుండానే సైబర్ నేరగాళ్లు ట్రాన్స్‌ఫర్ చేసి అకౌంట్ ఖాళీచేస్తారని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో ఓటిపి ఇతరులకు ఫోన్ ద్వారా గాని ఫోన్ కాల్ ద్వారా గాని మెసేజ్ ద్వారా గాని చెప్పకూడదని ఓటిపి చెప్పిన వెంటనే మీ యొక్క అకౌంట్ ఖాళీ చేస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు.

## పెద్ద గుట్టపై బ్లాస్టింగ్ క్రషర్ నిర్వహణపై అధికారుల విచారణ

**ఆత్మకూర్,19జనవరి,ప్రభాతవార్త:**

మండలంలో నిర్వహిస్తున్న కెఎస్ఎల్ పెద్ద గుట్ట బ్లాస్టింగ్‌పై గ్రామస్తులు , రైతులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు పలు శాఖల అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్రషర్ నిర్వహణ చేపడుతున్నారని , పెద్ద పెద్ద బ్లాస్టింగులు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ,బోర్లు పూడిపోతున్నాయంటూ ఇప్పటికే పలుమార్లు రైతులు, గ్రామస్తులు వివిధ శాఖల అధికారులతో పాటు నాయకులకు ఫిర్యాదు చేశారు. కాగా కేవలం మండల కేంద్రానికి వచ్చిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన అధికారులను ఆదేశించారు. దీంతో పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు ,మైనింగ్,రెవెన్యూ శాఖ అధికారులు పెద్దగుట్ట పరిసరాలను పరిశీలించి కొంత రైతులతో మాట్లాడి వివరాలను తీసుకున్నారు. అదేవిధంగా క్రషర్ నిర్వహణ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నదని ఫిర్యాదులు రావడంతో అక్కడ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఆడియో కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని, త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. మైనింగ్ ఏడి వెంకటరమణ ,పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు ,స్థానిక రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి గుట్ట సర్వే నెంబర్ తప్పుగా నమోదు అయినట్లు విచారణ సందర్భంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో ఎస్ఐ కట్ట వెంకటరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాశి కృపాకర్‌రెడ్డి పందిరి రామ్‌రెడ్డి ,మాధవరెడ్డి, గిలకత్తుల ఎల్లయ్య, శ్రీను, అబ్బగాని భిక్షం, యాదాకుల మల్లయ్య ,పాల్గొన్నారు.



# ముగుస్తున్న సర్పంచుల పదవికాలం

### ప్రత్యేకాదికారుల దిశగా అడుగులు

**గుండాల ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 2తో ముగియనుంది. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలపలేదు. దీంతో ఎన్నికలు నిర్దేశిత గడువులోపు జరగవని, ప్రత్యేకాధికారుల పాలన తప్పనిసరి అని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ప్రత్యేకాధికారుల నియామకానికి సంబంధించిన కసరత్తును పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. యాదాద్రి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగానే మండల స్థాయి అధికారుల సమాచారం సేకరిస్తున్నారు.

**వారికి అవకాశం లేని కొత్త చట్టం**

నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్దేశిత గడువులోపు ఎన్నికలు నిర్వహించాల్సిందే. లేదంటే ప్రత్యేకాధికారులను నియమించి పల్లెపాలనను కొనసాగించాల్సి ఉంటుంది. పదవీకాలం పూర్తయిన తదనంతరం ఆయా పాలకవర్గాలను పర్సన్ ఇంచార్జీలుగా కొనసాగించేందుకు కొత్త చట్టం అనుమతించడం లేదు. వారిని నియమించాలంటే అసెంబ్లీలో చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ తేవాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకే మొగ్గుచూపుతు తెలుస్తోంది.

**రిజర్వేషన్లపై సందిగ్ధం**

పదేళ్లపాటు రిజర్వేషన్లు ఉండేలా నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించిన సమయంలో నిర్ణయించిన రిజర్వేషన్లు పదేళ్లపాటు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను పెంచుతామని ఎన్నికల హామీలో ప్రకటించింది. బీసీ గణన చేపట్టి ఆయా గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు నిర్ధారిస్తామని వెల్లడించింది. పంచాయతీల సంఖ్య పెరిగిన నేపథ్యంలో రిజర్వేషన్ల మార్పు తప్పనిసరిగా కనిపిస్తోంది. ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అప్పటివరకు సందిగ్ధత కొనసాగనుంది. మండల స్థాయి అధికారులతో గ్రామపంచాయతీలకు మండల స్థాయి అధికారులను నియమించనున్నట్లు సమాచారం. లోక్ సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం లేని శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించాలనే ఆలోచనలో జిల్లా యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మండల పరిషత్‌లోని సూపరింటెండెంట్, ఎంపీవో, వ్యవసాయాధికారులు, పశు వైద్యాధికారులు, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఏఈలను నియమించనున్నారు. మేజర్ పంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను నియమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**సార్వత్రిక ఎన్నికల తర్వాతే..**

ఈనెల 20వ తేదీ నుంచి ఇంటింటి సర్వే చేపట్టి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తుల ఆధారంగా అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మే నెలాఖరులోగా పూర్తి చేసిన ఆ తర్వాత జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## 18ఏళ్లు నిండి ప్రతి ఒక్కరు ఓటునమోదు చేసుకోవాలి

### ఈనెల 20,21వ తేదీల్లో ప్రత్యేక క్యాంపులు.. తహసీల్దార్



**మాడ్గులపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:**

జనవరి 2024నాటికి 19ఏళ్ళ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ షేక్ జమీరొద్దీన్ తెలిపారు. ఎన్నికల సంఘం నల్లగొండ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక నూతన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 1వ తేదీ 2024నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు కొరకు గ్రామాలలోని ఓటరు నమోదు కేంద్రాలలో బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.